ట్రైబల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ సస్పెన్షన్

(బాపట్ల, ఆంధ్రజ్యోతి): డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ ప్రకాష్‌రావును సస్పెన్షన్ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కలెక్టరేట్ వేదికగా నెలకు ఒకసారి దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీల సమస్యల కోసం ప్రత్యేకంగా పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి హాజరు విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ట్రైబల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ ప్రకాష్‌రావుకు గతంలో కలెక్టర్ వినోద్‌కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంతో పాటు ఆయన పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ చర్యలకు ట్రైబల్ డైరెక్టరేట్‌కు కలెక్టర్ నివేదించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ప్రకాష్‌రావుపై వేటు వేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ధాన్యం కొనుగోళ్లపై.. కలెక్టర్ ఆగ్రహం

అధికారుల బృందంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

- సివిల్ సప్లయిస్ డీఎంగా శ్రీలక్ష్మి
- సాంకేతిక సమస్యలు పరిష్కారం: కలెక్టర్

(బాపట్ల, కొల్లూరు ఆంధ్రజ్యోతి) ధాన్యం కొనుగోలులో రైతుల ఇక్కట్లపై ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా బ్యాంకు గ్యారెంటీల లోటుపాట్లను ఎత్తి చూపింది. వీటన్నింటిపై స్పందించిన కలెక్టర్ వినోద్‌కుమార్ దిద్దుబాటు చర్యలకు దిగారు. ధాన్యం సేకరణలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న అన్ని విభాగాలతో బుధవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ధాన్యం సేకరణలో రైతుల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో (మిగతా 8వ పేజీలో)



కొల్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

సాంకేతిక సమస్యలు పరిష్కారం

కొల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ వాసుదేవ్ వినోద్‌కుమార్ సందర్శించారు. ఇప్పటి వరకు కేవలం 250 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేసినట్లు అధికారులు చెప్పడంతో.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని వారిని ప్రశ్నించారు. వేమూరులోని రైస్ మిల్లులో ఉన్న సమస్యలను ఏడీఏ లక్ష్మీ కలెక్టర్‌కు వివరించారు. ఇక్కడ నెలకొన్న సమస్యలను.. టీడీపీ మండలాధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్.. రూ.9.35 కోట్లు ధాన్యం కొనుగోళ్లకు ఓడీ తీసుకున్నామని, మరో రూ.17.24 కోట్లు తీసుకుంటామన్నారు. 3 లక్షల గోతాలను కూడా కొనుగోలు చేశామని చెప్పారు. రైతులు ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు.



జంపనిలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఇక మేమెందుకు?

ఎమ్మెల్యేలు చెప్పారని నిధులిస్తున్నారు..

జడ్పీటీసీలు అడిగితే ఎందుకివ్వరు..?

'ఎమ్మెల్యే చెప్పారని నాదెండ్ల మండలంలో కోటి రూపాయలు ఇచ్చారు. వాళ్లు అడిగారని జడ్పీ నిధులు ఇస్తున్నప్పుడు మరి మేము అడిగితే ఎందుకు ఇవ్వడం లేదు?. ఎమ్మెల్యేలు అడిగితే 80 శాతం నిధులు ఇవ్వండి. జడ్పీటీసీలకు కనీసం 20 శాతం అయినా కేటాయించండి. ఈ విషయాలు సరి చేసే వరకు అజెండా ఆమోదం పొందడానికి వీలు లేదు.'

\- ఒకటో స్థాయీ సంఘంలో జడ్పీటీసీలు

- స్థాయీ సంఘ సమావేశాల్లో సభ్యుల అసంతృప్తి
- కోరం లేక రెండు సమావేశాలు వాయిదా
- డిసెంబరు 15 నాటికి విద్యాజ్యోతి మెటీరియల్ : చైర్‌పర్సన్



ఒకటో స్థాయి సంఘం సమావేశం నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ క్రిస్టీనా, సీఈఓ జ్యోతిబసు



సమావేశం అజెండా తిరస్కరిస్తున్నట్లు చైర్ పర్సన్ క్రిస్టీనాకు నోటీసు అందజేస్తున్న జడ్పీటీసీలు మస్తాన్‌రావు, చిట్టిబాబు, సిద్ధయ్య

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి) ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు బుధవారం వాడీవేడిగా జరిగాయి. జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, సీఈఓ జ్యోతిబసు ఆధ్వర్యంలో.. మూడు జిల్లాల అధికారులు పాల్గొన్నారు. పదవి కాలం ముగుస్తున్నా జడ్పీటీసీలకు సరైన నిధులు కేటాయించడం లేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ మండలాలకు కేటాయించే నిధులపై కూడా కనీస సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యేలు చెప్పారని నిధులు కేటాయించేటప్పుడు.. జడ్పీటీసీలు అడిగితే ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు. గత మూడు స్థాయీ సంఘం సమావేశాల్లో చెప్పిన పనులకు కూడా నిధులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. అందువల్ల ఒకటవ స్థాయీ సంఘం సమావేశం అజెండాను తిరస్కరిస్తున్నట్లు నోటీసు అందజేశారు. మొత్తం ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు జరగ్గా అందులో 2, 3 సమావేశాలు (మిగతా 8వ పేజీలో)

డంపింగ్ యార్డులోని మట్టితో చదును

వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజల ఆందోళన

బాపట్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): డంపింగ్‌యార్డులో పెద్దఎత్తున పేరుకుపోయిన వ్యర్థాలను వేరు చేయగా వచ్చే మట్టి, మలీనాల కలిసిన బురదమట్టిని నివాస ప్రాంతాలు, ఆరోగ్య కేంద్రం పరిసరాల చదునుకు ఉపయోగిస్తుండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే నేలంతా చిత్తడిగా మారడంతో పాటు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అయినా మున్సిపల్ అధికారులు డంపింగ్ యార్డులోని వ్యర్థాలతో చదును చేస్తున్నారని, దీనివల్ల రోగాలు వస్తాయని ప్రజలు వాపోతున్నారు. డంపింగ్ యార్డులోని వ్యర్థాలను గుంటూరులోని జిందాల్ పరిశ్రమకు పంపిస్తుండగా మిగిలిన మట్టి మలినాలతో మురికివాడల్లోని గుంతలు పూడుస్తున్నారు. ప్యాడిసన్‌పేట జగనన్నకాలనీ సమీపంలో రూ.కోటితో నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న గుంతలను కూడా ఈ వ్యర్థాల మట్టితోనే పూడుస్తున్నారు. మూడో వార్డులోని రాజీవ్‌గాంధీకాలనీ ఎస్టీల గృహాల పక్కనే చెరువుగా మారిన ప్రభుత్వ భూమి చదునుకు కూడా ఈ మట్టినే ఉపయోగిస్తున్నారు. పేరుకే మెరక చేసినట్లు అవుతుంది కాని మట్టి అంతా బురదతో కలిసి దుర్గంధం వెదజల్లుతున్నది. వర్షాల సమయంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని ఆప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



యార్డు వ్యర్థాలు కలిసిన బురదమట్టితో చదును చేస్తున్న ప్యాడిసన్‌పేటలోని ఆరోగ్యం కేంద్రం పరిసరాలు

నేడే భూమి పూజ

- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు శంకుస్థాపన
- మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు..

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం ఉదయం 10.55 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో చేపట్టనున్న పనులకు సీఎం చేతుల మీదుగా భూమిపూజ జరగనుంది. మొదటి దశలో రూ.140 కోట్లతో వివిధ పనులను చేపట్టనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం నిర్మించనున్నారు. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు కానుంది. ఇక రెండో దశ పనులను రూ.120 కోట్లతో చేపట్టనున్నారు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు - సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం మొదటి విడత పూర్తయిన నేపథ్యంలో శంకుస్థాపన అనంతరం రెండు, మూడవ విడత పనులు చేపట్టనున్నారు. 4వ విడత పనులకు కూడా త్వరలోనే టెండర్లు పిలుస్తారు.

గత ప్రభుత్వంలో గ్రహణం

తిరుమల తరహాలో రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి (మిగతా 8వ పేజీలో)



వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం

స్థలమూ..రుణమూ..

- భూమిలేని పేదలకు ప్రభుత్వ వరం!
- మూడు సెంట్ల స్థలంతో పాటు రుణం పొందేలా చర్యలు
- నాలుగు రోజుల్లో ముగియనున్న గడువు

నిలువ నీడలేని నిరుపేదలకు, చిన్న గూడు కట్టుకుందామంటే జానెడు జాగా లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప వరాన్ని అందించింది. ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రుణం కూడా ఒకేసారి ఇచ్చేలా చర్యలు చేపట్టింది. అందుకోసం ఇళ్లు లేని నిరు పేదలకు కూడా ఇప్పుడే ఇంటి రుణానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.



8

దేశాభివృద్ధిలో రాజ్యాంగం కీలకం

రాజ్యాంగ దినోత్సవంలో కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధిలో రాజ్యాంగం పాత్ర కీలకమైనదని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో బుధవారం విద్యార్థులు, సభికులతో రాజ్యాంగ పీఠికను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా నుంచి మాక్‌పార్లమెంట్‌కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం, సైన్స్ ఉపాధ్యాయుడు సాధిక్ హుస్సేన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

రాజ్యాంగ విలువలను గౌరవించాలి : ఎస్పీ

పౌరులందరూ రాజ్యాంగ విలువలను గౌరవించి దేశాభివృద్ధికి కృషి చేయాలని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో పోలీసుశాఖ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో ఏవో వి.శ్రీనివాసరావు, డీఎస్పీలు పి.విజయసారధి, పి.జగదీష్‌నాయక్, ఎ.శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు జి.నారాయణ, ఆర్.అహ్మద్ జానీ, సీఐలు ఎ.సుబ్బారావు, డి.మల్లికార్జునరావు, ఆర్ఐలు షేక్.మౌలుద్దీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎస్పీ బి.ఉమామహేశ్వర్



అద్దంకికి.. డబుల్ ఆనందం

- ఎట్టకేలకు ప్రకాశం జిల్లా పరిధిలోకి..
- 10 మండలాలతో ఏర్పాటు కానున్న డివిజన్
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో మార్గం సుగమం

అద్దంకి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ డివిజన్ కేంద్రంతో పాటు ప్రకాశం జిల్లాలోనే తమను ఉంచాలన్న డిమాండ్ నెరవేరనుండటంతో అద్దంకివాసులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల హామీ అమలు కానుండటంతో అద్దంకివాసులకు డబుల్ ధమకా కలిగింది. ఎన్నికలకు ముందు అటు చంద్రబాబు నాయుడు, ఇటు లోకేశ్ ప్రకాశం జిల్లా పర్యటన సమయంలో మార్కాపురం జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అదే సమయంలో అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లా పరిధిలోకి చేరుస్తామని హామీ ఇచ్చారు. దీంతో మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గొట్టిపాటి రవికుమార్ అద్దంకిని రెవెన్యూ డివిజన్ చేయాలన్న తలంపుతో ముందుకు సాగారు. వైసీపీ ప్రభుత్వంలో బాపట్ల జిల్లాలో కలపడంతో మూడున్నరేళ్లుగా అద్దంకి ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా పరిధిలోకి అద్దంకిని చేర్చడంతో పాటు అద్దంకి కేంద్రంగా ప్రత్యేకంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. దీంతో అద్దంకి, దర్శి నియోజకవర్గాల పరిధిలోని 10 మండలాలతో అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకానున్నది. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో ఇప్పటి వరకు ఒంగోలు, చీరాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న ప్రజలకు మేలు జరగనున్నది. దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాలు అద్దంకి రెవెన్యూ డివిజన్ పరిధిలోకి చేరనుండటంతో వారికి సౌకర్యవంతంగా మారనున్నది. అద్దంకి నియోజకవర్గంను ప్రకాశం జిల్లా పరిధిలోకి చేర్చటంతో పాటు అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యూహాత్మకంగా పావులు కదపటంతో మార్గం సుగమమైంది.


కల నెరవేరింది..



ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కల నెరవేరింది. వైసీపీ ప్రభుత్వం అసంబద్ధంగా విభజన చేసి దూరంగా ఉన్న బాపట్లలో అద్దంకిని చేర్చడంతో ఇంతకాలం ఇబ్బంది పడిన ప్రజలకు మేలు జరగనున్నది. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లా పరిధిలోకి చేరడంతో పాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానున్నది.

\- మన్నం త్రిమూర్తులు, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు

దూరాభారం తప్పింది



జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజన్‌లో పనుల కోసం దూరంగా ఉన్న బాపట్ల, చీరాలలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతు న్నాం. అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుండటంతో దూరం ప్రయాణం చేసే బాధ తప్పింది.

\- ఆదిబాబు, విశ్రాంత ఉపాధ్యాయుడు, వేమవరం,

మంచి నిర్ణయం



అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ దర్శి నియోజకవర్గంలోని మండలాలను కలపనుండటం మంచి నిర్ణయం.

\-ఐ.వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ, తాళ్లూరు

'పెథాలజీ' స్టేట్ టాపర్‌గా డాక్టర్ సాయిశ్రావ్య


డాక్టర్ వేమూరి కీర్తి


శ్రావ్యను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ సుందరాచారీ

గుంటూరు మెడికల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ప్రకటిం చిన పోస్టు గ్రాడ్యుయేషన్ పరీక్షల్లో గుంటూరు విద్యార్థులు ప్రథమ స్థానా లు సాధించారు. పెథాలజీ విభాగంలో గుంటూరు వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ వి.సాయి శ్రావ్య యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సందరాచారి, పెథాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ డి.శ్రీధర్, విద్యార్థినిని సత్కరించారు.

కమ్యూనిటీ మెడిసిన్‌లో డాక్టర్ కీర్తి

సామాజిక వైద్య విభాగం (కమ్యూనిటీ మెడిసిన్)లో కాటూరి వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ వేమూరి కీర్తి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎస్పీఎం పీజీ పరీక్షల్లో మొత్తం 800 మార్కులకు గాను ఆమె 594 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కాటూరి సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ స్వైరారావు, డీన్ డాక్టర్ సీహెచ్.మోహనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.చైతన్య, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ డి.ఫణీంద్ర డాక్టర్ వేమూరి కీర్తిని అభినందించారు.

విధులకు హాజరు కాలేం

● డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేసిన ఏఎన్ఎంలు


డీఎంహెచ్‌వోకు వచ్చిన ఏఎన్ఎంలు, ఏపీ ఎన్‌జీవో సంఘ సభ్యులు

గుంటూరు (తూర్పు), నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పని ఒత్తిడి కారణంగా. గత్యంతరం లేక గురువారం నుంచి వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులకు హాజరుకాలేమని ఏఎన్ఎంలు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి బుధవారం రాత్రి ఏపీ ఎన్‌జీవో సంఘ సభ్యులతో కలిసి డీఎంహెచ్‌వో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సర్వేలు తమతోనే నిర్వహిస్తున్నారని విన్నవించుకున్నారు. సర్వేలలో జరిగే సాంకేతిక లోపాలకు తమను కారణంగా చూపి వేధిస్తున్నారని వాపోయారు. జీతాల్లో కోత పెడతామని, సర్వీస్‌లలో ఇబ్బందులకు గురిచేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఎన్ఎంలకు కేవలం వైద్య ఆరోగ్యశాఖ విధులకు పరిమితం చేసే వరకు వారు వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులకు హాజరు కారన్నారు. ఇతర విధులను మాత్రమే నిర్వహిస్తారని తెలిపారు. ఏఎన్ఎంలకు ఇతర విధులు అప్పజెప్పరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి వాటి అమలులో విఫలమవుతున్నారన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఏపీ ఎన్‌జీవో సంఘం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శి ఆరాధ్యుల శ్యాంసుందర్ శ్రీనివాస్, షేక్ నాగూర్ షరీఫ్, ఎస్పీఎస్ సూరి, కల్యాణ్‌కుమార్, శ్రీధర్ రెడ్డి, కృష్ణ కిషోర్, అబ్దుల్ కరీం, శేషగిరిరాజు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ నీటిమట్టం..

విజయపురిసౌత్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం నాటికి 582.20 అడుగులు ఉంది. ఇది 289.36 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 4,160, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 20,056 , ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800, మొత్తం ఔట్‌ఫ్లో 35,516 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జు న సాగర్‌కు ఇన్‌ఫ్లో 35,516 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

రీ-సర్వే సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి సమావేశం

● బయ్యావరంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో పెదకూరపాడు నియోజకవర్గంలో అధికారులు అసంబద్ధంగా భూముల రీ-సర్వే నిర్వహించారని, త్వరలో రెవెన్యూ మంత్రి, కలెక్టర్ ఇతర రెవెన్యూ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. బుధవారం మూడవ రోజు క్రోసూరు మండలం బయ్యావరం గ్రామంలో వంద రోజులు వంద గ్రామాలు - ప్రజల వద్దకు బాష్యం ప్రవీణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు సమస్యలను విన్నవించారు. ఇందులో ఎక్కువ భాగం రెవెన్యూ సమస్యలే ఉన్నాయని, అధికారులు తీరు మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా భూములకు సంబంధించిన సమస్యలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. తమ గ్రామంలో అధికారుల పనితీరు సక్రమంగా లేదని ప్రజలు ఎమ్మెల్యేకు చెప్పారు. ఈ క్రమంలో సచివాలయ, పంచాయతీ అధికారులతోను మాట్లాడిన ఎమ్మెల్యే అనునిత్యం ప్రజలతో మమేకమై.. వారికి అందుబాటులో ఉండాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంత మంది అధికారులు విధులకు హాజరుకాక పోవడంపై ఆయన విస్మయం వ్యక్తం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని సమస్యలు


ప్రజల సమస్యలను సావధానంగా వింటున్న ఎమ్మెల్యే ప్రవీణ్

సావధానంగా విన్న ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి అదనపు గదులు పూర్తి చేయటానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు మొగల్ జాన్, తహసీల్దార్ వీవీ నాగరాజు, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు శివన్నారాయణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ మండడి నారాయణ, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ నాగేశ్వరరావు తదితరులున్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

● విద్యార్థులకు సైకిళ్ల పంపిణీలో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో బుధవారం వసుధైక కుటుంబం (వీకే) ఫౌండేషన్ ద్వారా పది పాఠశాలల బాలికలకు సుమారు రూ.25 లక్షల విలువ చేసే సైకిళ్లను అందజేశారు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకర్ని కోల్పోయిన విద్యార్థులకు ఫౌండేషన్ తమ వంతు సాయం అందించడం అభినందనీయమన్నారు. బ్రహ్మనాయుడు ఆచరించిన వసుధైక కుటుంబం అంటే చాపకూడు సిద్ధాంతమని.. 2014-19 మధ్య కాలంలో తాను కూడా నియోజకవర్గంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరికీ వసుధైక కుటుంబం పేరుతో షష్టిపూర్తి, సీమంతాలు, పసుపు కుంకుమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. బీఆర్ అంబేడ్కర్ కష్టపడి చదువుకొని రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగమే నేడు దేశంలో అమలవుతుందన్నారు. ప్రతి విద్యార్థికి 10వ తరగతి తొలి పునాది అని, ప్రతి ఒక్కరూ ఉన్నత శ్రేణిలో రాణించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో సీఎం చంద్రబాబు, ఉప


విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మార్పులు తీసుకొచ్చారన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే అందజేశారు. తొలుత తెలుగుతల్లి, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి తల్లిదండ్రులు రేళ్ల జానకిరామయ్య, సామ్రాజ్యం, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం చల్లగుండ్ల శంకరనారాయణ, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీను, తురకా వీరస్వామి, పాండురంగ శ్రీను, ఎల్‌వీఆర్, అంబటి హనుమంతరావు, విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ అధ్యాపకులకు క్యాస్ ఇంటర్వ్యూలు నిర్వహించాలి

● ఉన్నత విద్యా మండలి కార్యదర్శికి వినతి

ఏఎన్‌యూ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఏపీలోని విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు యూజీసీ-2018 నిబంధనల ప్రకారం కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(క్యాస్) ఇంటర్వ్యూలను తక్షణమే నిర్వహించాలంటూ ఏపీ విశ్వవిద్యాలయాల అధ్యాపక సంఘం ప్రతినిధులు ఆచార్య జాలాది రవి, ఆచార్య బ్రహ్మాజీరావు, ఆచార్య రవికుమార్ బుధవారం ఏపీ ఉన్నత విద్యామండలి కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇంటర్వ్యూలు ఆలస్యం కావడం వల్ల వందలాది అధ్యాపకులు తమ పదోన్నతులు, సీనియారిటీతో పాటు ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నంబరు 535 ప్రకారం పదోన్నతి తేదీ నుంచే మానిటరీ బెనిఫిట్స్ ఇవ్వాలని ఉన్నప్పటికీ, ఉన్నత విద్యామం డలి జారీ చేసిన లేఖలు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. జీవో అసలు ఉద్దేశాన్ని పునరుద్ధరి ంచే ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం సీపీ ఎస్ కింద యజమాని


కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న అధ్యాపక సంఘం ప్రతినిధులు

విరాళాన్ని 10 నుంచి 14 శాతానికి పెంచింద ని, ఈంతో బ్లాక్ గ్రాంట్ పెంపు అత్యవసర మన్నారు. తమ డిమాండ్లను పరిగణలోకి తీసుకొని తక్షణమే వర్సిటీలకు తగి న సూచనలు చేయాలన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై.. కలెక్టర్ ఆగ్రహం

(5వ పేజీ తరువాయి)

ఉదాసీనతను ఉపేక్షించే ప్రసక్తే లేదనే కలెక్టర్ హెచ్చరించారు.

ప్రత్యేక బృందాలు

ధాన్యం కొనుగోళ్ల అంకాన్ని పర్యవేక్షించడానికే పది మంది అధికారులతో ప్రత్యేక బృందాన్ని కలెక్టర్ వినోద్‌కుమార్ నియమించారు. కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సారథ్యంలో ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఏఎం, అగ్రికల్చరల్ ఏడీ టీంలో సభ్యులుగా ఉండనున్నారు. అదే విధంగా ఏడుగురు బృందంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను నియమించారు. బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు సంయుక్తగా ఈ టీమ్‌కు సారథ్యం వహిస్తారు. వీరితో పాటు మరో ఆరుగురు అధికారులు ఇందులో సభ్యులుగా ఉంటూ ధాన్యం కొనుగోళ్లను నిత్యం పర్యవేక్షించనున్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆకస్మిక తనిఖీలు చేయడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలుండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు బుధవారమే బాపట్ల పట్టణంలోని మిల్లుల్లో తనిఖీలకు దిగారు.

సివిల్ సప్లయీస్ డీఎం తొలగింపు

సివిల్ సప్లయీస్ విభాగం విజయవాడ జోనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. శివపార్వతి బాపట్ల ఇన్‌చార్జి డీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఆమె పనితీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న కలెక్టర్ డీఎం బాధ్యతల నుంచి తప్పించారు. గతంలో రెండేళ్లు ఇక్కడ సివిల్ సప్లయీస్ డీఎంగా విధులు నిర్వహించిన వి. శ్రీలక్ష్మిని పూర్తి స్థాయి డీఎంగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. శ్రీలక్ష్మి గురువారం బాధ్యతలు తీసుకోనున్నారు.

విద్యుత్ ఈఈ శ్రీనివాసబాబుకు పదోన్నతి


ఈఈ శ్రీనివాసబాబు

గుంటూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) తిరుమలశెట్టి శ్రీనివాసబాబు సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా పదోన్నతి పొందారు. ఈ మేరకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీపీడీసీఎల్ పరిధిలో పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించారు. ఇందులో భాగంగానే విజయవాడలో ఈఈగా వ్యవహరిస్తోన్న జి.కమలకుమారి, గుంటూరు టౌన్-1 డివిజన్ ఆపరేషన్ ఈఈ శ్రీనివాసబాబుతో పాటు పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించారు. కాగా, విద్యుత్ శాఖలో ఏఈగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసబాబు గతంలో గుంటూరులో డిప్యూటీ ఈఈగా వ్యవహరించారు. అనంతరం నరసరావు పేట డివిజన్ ఈఈగా, గుంటూరు టౌన్-1 డివిజన్ ఆపరేషన్ ఈఈగా సుదీర్ఘకాలం పనిచేశారు. తుఫాన్‌ల వంటి అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా పనిచేసిన అనుభవం ఆయనకుంది. దాంతో పలువురు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. శ్రీనివాసబాబుకు పలువురు అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. కాగా, ఎస్ఈగా పోస్టింగ్ ఎక్కడనేది త్వరలోనే ఆదేశాలు రానున్నాయి.

నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి


కలెక్టరేట్ నిరసనలో పాల్గొన్న కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్ తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, పంటలకు మద్దతు ధర కల్పించాలని, కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను సంప్రదించకుండా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీ ఐదేళ్లు గడిచినా నేటి వరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో కేవైసీ పేరుతో తొలగించిన 26 లక్షల కార్మికులను తక్షణం పునరుద్ధరించి, ఏడాది 200 రోజులు పని కల్పించి, ప్రతి రోజు వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పని గంటల పెంపు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వంటి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ అధ్యక్షులు లక్ష్మణరావు, అకిటి అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో దండా లక్ష్మీనారాయణ, మేడా హనుమంతరావు, కేవీవీ ప్రసాదు, అబ్దుల్ సలీం, జె.కిషోర్ బాబు, జి. రమణ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో మెగా జాబ్ మేళా రేపు

చెరుకుపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రేపల్లెలోని ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ మహబూబ్ సుబాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి జరగనున్న మేళాలో 17 బహుళజాతి కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సుమారు 800 ఉద్యోగ అవకాశాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టెన్త్ నుంచి పీజీ వరకు విద్యార్హతలు కలిగిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన యువత హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు ముందుగా నైపుణ్యం.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 90323 84374, 96406 95229 నంబర్లకు సంప్రదించాలన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

తెనాలి క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కొలకలూరు రైల్వేస్టేషన్ వద్ద రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడని బుధవారం జీఆర్పీ ఎస్ఐ జి.వెంకటాద్రి తెలిపారు. మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని మృతదేహం పడి ఉందన్న సమాచారంతో పరిశీలించినట్లు చెప్పారు. సుమారు 50 ఏళ్ల వయస్సు గల మృతుని శరీర భాగాలు తునాతునకలై 2వ నంబరు ట్రాక్‌పై పడి ఉన్నాయని వెల్లడించారు. వ్యక్తిగత ఆధారాలు లభించకపోడంతో.. కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించినట్లు చెప్పారు.

కాల్వలో కొట్టుకొచ్చిన వృద్ధురాలి శవం

తెనాలి క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిజాంపట్నం కాల్వలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ వారధికి దిగువున బుధవారం వృద్ధురాలి శవం నీటిపై తెలియాడుతుండగా స్థానికులు గుర్తించారు. త్రీ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ప్రకాశరావు తెలిపిన వివరాల మేరకు సుమారు 60 ఏళ్ల కలిగిన వృద్ధురాలు మృతదేహం కాల్వ ఎగువ ప్రాంతం నుంచి కొట్టుకు వచ్చి ఇక్కడి వంతెన పక్కనే ఉన్న తూటికాడలో చిక్కుకుందన్నారు. వృద్ధురాలి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి.. మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

సవాళ్లను స్వీకరించి..ఉన్నతస్థాయికి ఎదగాలి

● కేజేఎస్ఎస్ అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి


విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న మేనేజర్లు శరత్ బాబు, రత్నమణిపాల్, కమ్మజన సేవా సమితి సభ్యులు

గుంటూరు (తూ ర్పు), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జీవితం లో ఎదురయ్యే సవాళ్ల ను స్వీకరించి జీవితం లో ఉన్నత స్థాయికి ఎదగాలని కమ్మ జన సేవా సమితి అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి అన్నారు. స్థానిక కుందుల రోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో బుధవారం ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సమితి తరుపున ఉచితంగా ల్యాప్‌టాప్ టేబుళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు తరువాతే అసలు జీవితం ప్రారంభమవుతుందని, సాటి వారికి, వసతి గృహానికి సాయం అందించేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యక్షుడు మాదల రత్నగిరిబాబు మాట్లాడుతూ క్రమశిక్షణ, జీవిత విలువలను అలవరుచుకోవాలని సూచించారు. నాబార్డు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్లు జి.శరత్ బాబు, ఐ.రత్నమణిపాల్ లక్ష్య సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. దాత చల్లా రాజేంద్ర ప్రసాదు జూమ్ సమావేశం ద్వారా విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం 300 మంది విద్యార్థులకు టేబుళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య, కోశాధికారి కావూరి రవిచంద్ర, సంయుక్త కార్యదర్శి ఘంటా పున్నారావు, వంకాయలపాటి బలరామకృష్ణయ్య, సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణయ్య, పట్టాభి సీతారామయ్య, పెద్ది సాంబశివరావు, కట్టా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

గుంటూరు లీగల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): వేధింపులతో భార్య ఆత్మహత్యకు కారకుడైన భర్తకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వీఏఎల్ సత్యవతి బుధవారం తీర్పునిచ్చారు. మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి 2015లో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. తన మరణ వాంగ్మూలంలో తన భర్త హరికృష్ణ పెడుతున్న శారీరక మానసిక వేధింపులు తాళలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పేర్కొంది. పోలీసులు హరికృష్ణతో పాటు అతని తల్లి సామ్రాజ్యం, సోదరి సాంబమ్మలపై కూడా కేసు నమోదు చేశారు. అప్పటి గుంటూరు సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు జరిపి.. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఆదిలక్ష్మి మరణ వాంగ్మూలంతో పాటు పోలీసులు ప్రవేశపెట్టిన సాక్ష్యాలను పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి హరికృష్ణకు జీవిత ఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఊడిచర్ల గ్రామానికి చెందిన బాలీబాయి అనే మహిళ బుధవారం మృతి చెందింది. బొల్లాపల్లి మండలం గండిగనుల గ్రామానికి చెంది వాంకడావత్ హనుమాన్ నాయక్ అత్త బాలీబాయి, ఆమె తోడికోడలు సీతబాయితో కలిసి ముగ్గురూ ద్విచక్ర వాహనంపై కోర్టు పని నిమిత్తం ఈ నెల 25న గుంటూరు వస్తున్నారు. నల్లపాడు సమీపంలో వీరిని ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన బాలీబాయిని జీజీహెచ్‌లో చేర్పించారు. నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	117, 124, 136
చికెన్ విత్ స్కిన్(కిలో)	222.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	232.00

38,579 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 40,236 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 38,579 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,972 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	11000	13500
334	10000	17500	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	11000	15500	334	11500	17400
273	----	----	నెంబరు. 5	10500	16000
341	10500	17300	273	---	----
4884	---	----	341	11500	17600
సూపర్ 10	---	---	4884	12000	14200
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	15800	తేజ	10500	15300
షార్క్-1	---	----	బ్యాడిగి	11000	17800
బ్యాడిగి	10500	17700	దేవనూరు డీలక్స్	10500	16500
దేవనూరు డీలక్స్	11000	17000	తాలుకాయలు	5000	8200

పులిచింతలలో 43.06 టీఎంసీల నిల్వ

అచ్చంపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 43.06 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 2400 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు చేరుతోంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 1,600, లీకుల ద్వారా నాలుగు వందలు, మొత్తం రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

వ్యవసాయ కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం


ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌చార్జి అసోసియేట్ డీన్

బాపట్లరూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కళాశాలలో బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల లో కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్.ఆర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలకు దేశ రాజ్యాంగం గురించి అవగాహన కలగించడానికి ప్రతి సంవత్సరం నవంబరు 26న సంవిధాన్ దివాస్ పేరిట రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత రాజ్యాంగ విలువలకు మరింత శక్తిని చేకూర్చటానికి ఈ సందర్భాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.సంధ్యారాణి, డాక్టర్ ఎం.రమాదేవి, డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, డాక్టర్ జి.విజయ్‌కుమార్, డాక్టర్ షేక్.అబ్దుల్ సలాం, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చెరుకుపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరుగుతుందని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని బుధవారం తెలిపారు. సభ్యులు, మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

1న భగవద్గీత కంఠపాఠ పోటీలు

రేపల్లె, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గీతాజయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు భగవద్గీత కంఠపాఠ పోటీలను డిసెంబరు 1న నిర్వహిస్తున్నామని ఓరియంటల్ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్యుతుని శేషతల్ప సాయి తెలిపారు. ఎల్‌కేజీ నుంచి 3వ తరగతి వరకు 1వ వర్గం, 4వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 2వ వర్గం, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 3వ వర్గం, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు, వయోజనులకు 4వ వర్గంగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలు గీతా ఉత్సవ సమితి గౌరవాధ్యక్షుడు హరి అన్నయ్య శాస్త్రీ నిర్వహిస్తారని ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని కోరారు.

వేగేశన లక్ష్మీ నరసరాజు మృతి బాధాకరం

● సీనియర్ సిటిజన్ సభ్యులు

బాపట్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఇంజనీర్ వేగేశన లక్ష్మీ నరసరాజు మృతి ఎంతో బాధాకరమని భావపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల వారు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

నేడు కొల్లూరులో రైతన్న మీ కోసం

కొల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని కొల్లూరులో గురువారం నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తారని చెప్పారు. తొలుత వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్‌లో అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి పూజలు

వేమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని జంపని, చావలి, వేమూరు, పెరవలి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారికి పంచామృతాభిషేకం జరిపి పట్టు వస్త్రాలు, పుష్ప మాలికలతో అలంకరించారు. విశేష నామార్చన జేసి స్తోత్ర పాఠాలను పఠించారు.

వైభవంగా శ్రీరాధాకృష్ణ విగ్రహప్రతిష్టా కార్యక్రమం

కర్లపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీరాదాకృష్ణా విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ తదితరులు

పిట్టలవానిపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఖాజీపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్.కరీముల్లా, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వడ్డివారిపాలెం ఉన్నత పాఠశాలలో..

రేపల్లె, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు వి.బద్రీనాథ్ అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని వడ్డివారిపాలెం ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్‌పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వరరావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల రెవెన్యూ కార్యాలయంలో..

చెరుకుపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, అధికారులు, విద్యార్థులు, ప్రజలతో భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సీహెచ్ పద్మావతి, డిప్యూటీ ఎంపీడీవో కేజీపీ శ్రీనివాసన్, డీసీ చైర్మన్ ఎం.రాధాకృష్ణమూర్తి, టీడీపీ నాయకుడు మల్లాది రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దేపల్లిలో..

భట్టిప్రోలు, కొల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని బుధవారం అద్దేపల్లిలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం రంగయ్య, ఉపాధ్యాయురాలు మేరి, అంబేడ్కర్ యూత్ సభ్యులు ప్రకాష్, ఆనంద్, ప్రదీప్, సునీల్, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు చిరంజీవి, సంసోను, ఏసుబాబు, మోసే తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలి

నగరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఎస్వీఆర్ ఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. బుధవారం శ్రీవెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కళాశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం భారతీయ పౌరులందరూ సమాఖ్యత, సమగ్రత పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని కొనియాడారు. ముఖ్యఅతిథి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఎంద రో మహనీయుల స్ఫూర్తి బీఆర్ అంబేడ్కర్ కృషి రాజ్యాంగ నిర్మాణానికి దోహదపడిందన్నారు. కళాశాల రాజనీతిశాస్త్ర అధ్యాపకులు ఎంవీ శివయ్య, ఎస్కే మస్తాన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర, ఎన్‌సీసీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లను రద్దు చెయ్యాలి

రైతు సంఘం నాయకుల నిరసన

బాపట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా కార్మిక, రైతు సంఘాల నిరసన పిలుపులో భాగంగా బుధవారం రైతు సంఘం నాయకులు బాపట్ల పాతబస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రామారావు, కౌలు రైతుసంఘం నాయకులు సీహెచ్.గంగయ్య మాట్లాడుతూ, కార్పోరేట్‌లకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకే నాలుగు లేబర్‌కోడ్‌లను కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు మానుకోవాలని లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి సీహెచ్. మజుందార్, వ్యవసాయ కార్యదర్శి కె.కృష్ణమోహన్ పాల్గొన్నారు.



బాపట్ల పాతబస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

రేపల్లె ఎన్టీఆర్ సర్కిల్‌వద్ద...

రేపల్లె, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): దేశంలో కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ దోరణి మార్చుకోవాలని బాపట్ల జిల్లా సీఐటీ యూ కోశాధికారి సీహెచ్‌మజీలాల్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ సర్కిల్‌వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా కార్మిక, రైతు సంఘాల నిరసన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ రైతు సంఘాల నాయకులు వై.కిషోర్, కన్నెగంటి రమేష్, ఆశీర్వాదం, ధర్మరాజు, ఎం.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వై.శివయ్య,తదితరులుపాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ జీవో ప్రతులు దహనం

భట్టిప్రోలు, కొల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల నాయకులు జీవో ప్రతులను దహనం చేశారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి. మనోజ్‌కుమార్, కొల్లూరు సీఐటీయూ నాయకుడు బి.సుబ్బారావు మాట్లాడుతూ, కార్మికుల మెడకు ఉరితాళ్లుగా మారే లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు జిల్లా అధ్యక్షుడు గోళ్ల నాగరాజు, మురుగుడు సత్యనారాయణ, మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, కొల్లూరు, భట్టిప్రోలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



లేబర్ కోడ్ జీవో ప్రతులను తగులబెడుతున్న ప్రజా సంఘాల నాయకులు

రైస్ మిల్లుల్లో ఆర్డీవో బృందం తనిఖీలు



రైస్‌మిల్లులను పరిశీలిస్తున్న బాపట్ల ఆర్డీవో గ్లోరియా

బాపట్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన నేపథ్యంలో బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం బుధవారం రైస్ మిల్లుల్లో తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా బాపట్లలోని వెంకటనాగ సాయి ట్రేడర్స్ మిల్లులో స్టాక్ ఏర్పాట్లు, యార్డు సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆర్డీవో సూచించారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ సలీమా, సివిల్ సప్లైస్ డీటీ ఫణికుమార్, ఫైర్, ఎనర్జీ, లీగల్‌మెట్రాలజి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగన్ బొమ్మను వదలని వైద్య సిబ్బంది



కూటమి పాలనలో జగన్ ఫొటోతో ఉన్న ఫైల్స్‌ని ఉపయోగిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది

వేమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జగన్ పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా వైద్య ఆరోగ్య శాఖ కిందిస్థాయి సిబ్బంది మాత్రం జగన్‌ను మరిచిపోలేకపోతున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే ఉన్నతాధికారులు పాత ప్రభుత్వానికి సంబంధించిన ఫైల్స్‌ను వాడవద్దని సూచించినప్పటికీ సబ్ సెంటర్ స్థాయిలో ఉండే కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో ఇంకా ఆ ఫైల్స్‌నే వినియోగిస్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే రోగులు వైద్య ఆరోగ్య సమాచారానికి సంబంధించి పాత ఫైల్స్‌ను తీసుకురావడం వల్లే వాటినే వినియోగిస్తామని చెబుతున్నారు. దీని గురించి మండల ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ సౌమ్యను ప్రశ్నించగా ఈ విషయంపై తమ సిబ్బందికి మౌఖికంగా ఆదేశాలు ఎప్పుడో జారీ చేశామని చెప్పారు. అయితే రోగులు తమ ఇష్టపూర్వకంగా ఫైల్స్ తీసుకురావడం వల్లే తాము ఏమీ చేయలేకపోతున్నట్లు సిబ్బంది చెబుతున్నారని, పాత ఫైల్స్ వెంటనే తీసి వేసి వ్యక్తిగత ఆరోగ్య సమాచారాన్ని ప్రభుత్వ స్టాంపుతో కూడిన పేపర్‌పై రాసి ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

● మధ్యప్రదేశ్ పీసీసీ ప్రెసిడెంట్ షారద్ అహర్



సమావేశంలో మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ షారద్ అహర్, కాంగ్రెస్ నాయకులు

బాపట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ షారద్ అహర్ అన్నారు. బుధవారం బాపట్లలో కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని బలహీన పర్చటానికే బీజేపీకి వైసీపీ, టీడీపీ మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. ఇటీవల జరిగిన బిహార్ ఎన్నికలు సరిగ్గా జరగలేదన్నారు.రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఆమంచి కృష్ణమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటా అంజిబాబు, తాడికొండ వెంకటేశ్వరరావు, వేమూరు అసెంబ్లీ ఇన్‌చార్జి సుబ్బారావు, సంతనూతలపాడు ఇన్‌చార్జి బి.సుధాకర్, పర్చూరు అసెంబ్లీ ఇన్‌చార్జి శివజ్యోతి, రేపల్లె నాగబాబు, బాపట్లటౌన్ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, బాపట్ల మండలాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సంపత్‌కుమార్, బాపట్ల జిల్లా సెక్రటరి శీలం సాగర్, చింతా బాబురావు, తుమ్మల సుబ్బారావు, బడే శ్రీనివాసరావు, దండురేణుక, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

కర్లపాలెం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కర్లపాలెం మండలం పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, డీటీ శ్రీదేవి, సీనియర్అసిస్టెంట్ ఆనందరావు, సూపరింటెండెంట్ రజని, డిప్యూటి ఎంపీడీవో పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

● రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కర్లపాలెంలోని అంబేడ్కర్ విగ్రహానికి కర్లపాలెం మండల టీడీపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల ప్రధాన కార్యదర్శి షేక్.బాజి, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆట్ల బాలశంకర్‌రెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమ్మరకుంట ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

● అంబేడ్కర్ యువజన సేవా సమైక్య ఆధ్వర్యంలో కర్లపాలెం ఐలెండ్ సెంటర్‌లోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సేవాసమైక్య గౌరవ అధ్యక్షులు మందపాటి పరమానందకుమార్, మోహిద్దీన్‌బేగ్, గుడిపూడి జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత షాపులు నిర్మించాకే పాతవి తొలగించండి

● మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల/బాపట్లరూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరం వద్ద శాశ్వత షాపులు నిర్మించిన తర్వాతే పాతవి తొలిగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు. బుధవారం సూర్యలంక సముద్ర తీరం వద్ద గల దుకాణాలు తొలిగింపుతో జీవనోపాధి కోల్పోతున్న వ్యాపారస్థుల సమస్యలను స్వయంగా సూర్యలంక వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి షాపుల వారి తరుపున వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కమిటీని వేసి పరిస్థితులు పూర్తిగా తెలుసుకొని వ్యాపారులకు నష్టం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారని సతీష్ ప్రభాకర్ తెలిపారు.



కలెక్టర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

● ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

బాపట్ల గ్రామ అధిష్ఠాన దేవత శ్రీపోలేరమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, దేవస్థానం అధ్యక్షుడు నరాలశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి శ్రీనివాసనాయుడు, రంజిత్‌కుమార్, శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా పల్నాటి శ్రీరాములు



డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన పల్నాటి శ్రీరాములు

బాపట్లరూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములును డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్)గా పదోన్నతి కల్పించి, డిప్యుటేషన్‌పై మండల, గ్రామ,వార్డు సచివాలయశాఖాధికారికి బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ నియమించారు. బుధవారం ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి, డీడీవో విజయలక్ష్మీ, ఎంపీడీవో బాబూరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు శ్రీరాములుకు అభినందనలు తెలిపారు.

మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలి

భట్టిప్రోలు (కొల్లూరు), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సూరేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీటీ శాంతలక్ష్మి, మండల వ్యవసాయాధికారి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు టీడీపీ అండ : అనగాని శివప్రసాద్



టీడీపీ కార్యకర్త కుటుంబసభ్యులకు రూ.5లక్షల చెక్కును అందిస్తున్న అనగాని శివప్రసాద్

రేపల్లె, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు టీడీపీ అండగా ఉంటుందని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం చెరుకుపల్లి మండలం ఆరుంబాక గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వేము ఆదినారాయణ ప్రమాదశాత్తు చనిపోయారు. మంత్రి అనగాని పార్టీ సభ్యత్వబీమా రూ.5లక్షలను మంజూరు చేయించారు. ఆదినారాయణ భార్య కవితకు బుధవారం రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు జీవీ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

కర్లపాలెం డిప్యూటీ ఎంపీడీవోగా పద్మావతి



కర్లపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెం డిప్యూటీ ఎంపీడీ వోగా డి.పద్మావతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆమె కర్లపాలెం మండల డిప్యూటీ ఎంపిడివోగా పదోన్నతి పొందారు.

వైభవంగా పడిపూజ కార్యక్రమాలు

కర్లపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెం అయ్యప్పస్వామి దేవస్థానంలో బుధవారం వైభవంగా పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులుగు వెంకటేశ్వరరెడ్డి, శ్రీదేవి దంపతులు అష్టోత్తర పడి పూజలు నిర్వహించారు.

క్రీస్తు జననం విశ్వాసానికి పర్వదినం

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు జననం విశ్వాసానికి పర్వదినమని, సమస్త మానవాళి రక్షణ కోసం ఆయన జన్మించాడని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. మండలంలోని బలిజేపల్లిలో మంగళవారం రాత్రి రాజా రవీంద్ర యూత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆనందబాబుకు గ్రామస్థులు కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తు గీతాలు ఆలపిస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్రిస్మస్ స్టార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా 400 మంది పేదలకు వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, యూత్ కన్వీనర్ సుధాకర్, బండారు సూరిబాబు, టీడీపీ నాయకులు కోగంటి బాల గంగాధర్, నిజాంపట్నం సత్యనారాయణ, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, రేపల్లె ఎమ్మార్వో మోర్ల శ్రీనివాసరావు, రవీంద్ర యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న ఎస్టీయూ నూతన కార్యవర్గ సభ్యులు

కర్లపాలెం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూఏపీ) కర్లపాలెం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంవీ రాజుపాలెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో వై.గుడారంకయ్య అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఎస్టీయు మండలాధ్యక్షుడిగా గుడారంకయ్య, ప్రధానకార్యదర్శిగా ఓ.శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శిగా బి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షుడిగా పి.రామారావు, ఉపాధ్యక్షులుగా రహంతుల్లా, అరుణ్‌రావు, మహిళా కన్వీనర్‌గా ఎన్.మాధవి, జిల్లా కౌన్సిలర్‌గా బి.వెంకటేశ్వర్లు, ఎస్ బి.సుభాని, బి.నాగరాజు, వై.తిరుపతయ్య, గౌరవ సలహాదారుడిగా బత్తుల సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీకుడిగా జి.శ్రీనివారావు, ఎన్నికల అధికారిగా జి.ఉదయయశంకర వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సయ్యద్ జమీర్‌ను కర్లపాలెం ఎంఈవోలు టీయూ మనోరంజని, ఎస్.విజయశ్రీ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పీవీ.నాగరాజు, పి.రాజు, శ్రీనివాసరావు, శేషుబాబు, ప్రమేష్‌బాబు, షకీర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం



కలెక్టర్ వినోద్‌కుమార్‌కు గ్రామ సమస్యలు వివరిస్తున్న సర్పంచ్ కృష్ణమోహన్

కొల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామ సమస్యలపై కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు తోకలవానిపాలెం గ్రామ సర్పంచ్ టి.కృష్ణమోహన్ వినతి పత్రం అందజేశారు. బుధవారం బాపట్లలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకొని గ్రామంలోని పలు సమస్యలను విన్నవించారు. గ్రామంలో మురుగు నీరు వెళ్లే సౌకర్యం లేదని, ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న మ్యాజిక్ డ్రెయిన్స్‌ను తమ గ్రామంలో ఏర్పాటు చేయాలని, శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు ఉపాధి హామీ నిధులు మంజూరు అయ్యాయని, అదనంగా మరో రూ.10 లక్షలు కేటాయించాలని, మంచి నీటి పథకం నిర్మాణం చేయాలని, స్మశాన స్థలం లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని, స్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

రేపల్లె, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు సూచించారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని రచించడంలో అంబేడ్కర్ కృషి మరువరానిదన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై అవగాహనుండాలి

బాపట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు రాజ్యాంగ విలువలపై అవగాహన కలిగియుండాలని డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్స్ సైన్స్ అండ్ టెక్నాలజి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్‌బేగ్ అన్నారు. బుధవారం రాజ్యాంగ అమోదం దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు కలిసి బారత రాజ్యాంగ పీఠికను పఠించారు

మిల్లర్లు బ్యాంకు పూచికతలు ఇవ్వాలి : కలెక్టర్ వినోద్‌కుమార్



జంపనిలో ధాన్యం రాశులు పరిశీలించి మహిళా రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ధాన్యం సేకరణలో రైస్‌మిల్లర్ల నుంచి బ్యాంక్ పూచికతలు రావాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. పౌరసరఫరాల సంస్థ అధికారులు, తహసీల్దార్లతో ఆయన హైబ్రీడ్ విధానంలో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 74 రైస్‌మిల్లులు ఉండగా యజమానులంతా బ్యాంక్ పూచికతలు తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి అమీర్‌బాషా, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివపార్వతి, ఆర్డీవోలు, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బంది రాకూడదు

చుండూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మండల అధికారులు ముందుగానే అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం వలివేరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. వ్యవసాయ శాఖ సహాయకులు డీసీఎంఎస్ డేటా ఆపరేటర్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించిన కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు.

తేమశాతం 22 దాకా అవకాశం ఇవ్వండి : కలెక్టర్‌ను కోరిన రైతులు

వేమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గత సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా ధాన్యం కొనుగోలు విషయంలో తేమశాతం 22 దాకా అవకాశం కల్పించాలని కలెక్టర్ వినోద్‌కుమార్‌కు రైతులు విన్నవించారు. బుధవారం కలెక్టర్ వేమూరు మండలం జంపని గ్రామంలో పర్యటించారు. కలెక్టర్ పర్యటనలో తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో రవికుమార్, ఏవో ప్రేమ్‌సాగర్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



స్థలమూ.. రుణమూ..

● భూమిలేని పేదలకు ప్రభుత్వ వరం! ● మూడు సెంట్ల స్థలంతోపాటు రుణం పొందేలా చర్యలు

- ఆధార్, నరేగా జాబ్ కార్డు ఉంటే చాలు
- పీఎంఏవై గ్రామీణ్‌లో దరఖాస్తుకు అవకాశం
- మూడు జిల్లాల్లో 36వేల మంది దరఖాస్తు..
- ఈ నెలాఖరుకు ముగియనున్న గడువు

గుంటూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): నివాస స్థలం లేని గ్రామీణ ప్రాంత పేదలకు ప్రతి ఒక్కరికీ 3 సెంట్ల స్థలాన్ని ఇస్తానని ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి, అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు త్వరలో అర్హులైన పేదలకు ప్రభుత్వం మూడు సెంట్ల స్థలం ఇస్తానని చెబుతోంది. వారందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై)-గ్రామీణ పథకం కింద గృహ రుణాలు అందించి చేయూతగా నిలవాలని ప్రభుత్వం భావిస్తోంది. స్థలం వచ్చిన తరువాత దరఖాస్తు చేసుకుని, అది ఓకే అవడానికి సమయం పట్టే అవకాశం ఉండడంతో ముందస్తుగానే స్థలం లేని పేదలను కూడా పీఎంఏవై- జీ కింద గృహరుణానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. అయితే ఈ విషయంపై సామాన్య ప్రజలకు తగినంత అవగాహన లేకుండా పోయింది. అందువల్ల వారంతా ఈ దరఖాస్తు ప్రక్రియకు దూరంగా ఉన్నారు. అలాంటివారికి కూడా అవగాహన కల్పించి, వారితో కూడా దరఖాస్తులు చేసుకునేలా గృహ నిర్మాణ శాఖను, సచివాలయ సిబ్బందిని సిద్ధం చేసింది.

మూడు జిల్లాల్లో 36వేల దరఖాస్తులు

ఇప్పటి వరకూ గుంటూరు జిల్లాలో 5,600 మంది, బాపట్ల జిల్లాలో 9,600 మంది, పల్నాడు జిల్లాలో 21,000 మంది ఈ స్కీము కింద దరఖాస్తు చేసుకున్నారు. గుంటూరులో సీఆర్డీఏ, మున్సిపల్ కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండడంతో దరఖాస్తులు ఒకింత తక్కువగా వచ్చాయి. పల్నాడు జిల్లాలో అత్యధికంగా 21వేల మంది దరఖాస్తులు చేసుకోగా, ఇంకా 28వేల మంది దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. బాపట్ల జిల్లాలో కూడా మరో 15వేల మంది వరకూ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు చెబుతున్నారు. అలాంటి వారందరినీ ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకునేలా చేయలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

దరఖాస్తు.. చాలా సులభం

పీఎంఏవై గ్రామీణ దరఖాస్తు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసింది. సమీపంలోని సచివాలయానికి వెళ్లిగానీ, సొంతంగా గృహనిర్మాణ శాఖ వెబ్‌సైట్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. దరఖాస్తుకు కావాల్సిందల్లా సదరు లబ్ధిదారుడి ఆధార్ కార్డు, గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా) జాబ్ కార్డు మాత్రమే. ఇంటి స్థలం లేకపోయినా, ఈ రెండింటినీ ఆధారం చేసుకుని దరఖాస్తును ప్రాసెస్ చేసేలా గృహనిర్మాణ శాఖ చర్యలు తీసుకుంది. కాగా జాబ్ కార్డు పొందే ప్రక్రియను కూడా సులభతరం చేసింది. ఎంపీడీఓ లాగిన్ ద్వారా అందించే ఈ జాబ్ కార్డును రెండే గంటల్లో అందించేలా చర్యలు తీసుకున్నారు. నవంబరు 30వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇలాంటి వెసులుబాట్లు కల్పించి సాధ్యమైనన్ని ఎక్కువ దరఖాస్తులు కేంద్రానికి వెళ్లేలా ప్రయత్నిస్తున్నారు. త్వరలో ప్రభుత్వం ఇచ్చే మూడు సెంట్ల పట్టా వివరాలను నమోదు చేసి ఇంటి నిర్మాణ ప్రక్రియను కూడా త్వరితగతిని ప్రారంభించేలా చేస్తున్నారు.

తగ్గుతున్న ధాన్యం ధరలు

● దగా పడుతున్న అన్నదాతలు
● లాభపడుతున్న మిల్లర్లు, దళారులు



ధాన్యాన్ని ఆరబోసుకుంటున్న మహిళ రైతులు

● 75 కేజీల బస్తా కేవలం రూ.1,300 ● మద్దతు ధరకు రూ.477ల వ్యత్యాసం ● కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతోనే..

కొల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ధాన్యం ధరలను దళారులు రోజురోజుకి తగ్గించేస్తున్నారు. దీంతో అన్నదాతలు బస్తాకు రూ.477లు నష్టపోతున్నారు. కొల్లూరు మండలంలో ఈ ఖరీఫ్ సీజన్ సుమారు 8 వేల పైచిలుకు ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారు. ఈ నెల 19న కొల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అట్టహాసంగా అధికారులు ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర అందుతుందని భరోసా ఇచ్చారు. దీంతో రైతులు యంత్రాలతో కోత కోసి.. ధాన్యం ఆరబోసుకుని తేమ శాతం తగ్గిన తర్వాతే.. కేంద్రాలకు తీసుకుని వస్తున్నారు. తీరా ఇక్కడికి వచ్చాక.. సాంకేతిక లోపాలతో కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. చేసేదేమీ లేక గత్యంతర పరిస్థితుల్లో ధాన్యం విక్రయించేందుకు దళారులను ఆశ్రయించారు. ఇదే అదునుగా భావించిన మిల్లర్లు, దళారులు తొలుత 75 కేజీల బస్తా రూ.1,450లకు కొనుగోలు చేశారు. రెండు రోజుల అనంతరం రూ.1,400కు తగ్గించారు. రోజుకో విధంగా ధరలలో మార్పులు చేస్తూ ప్రస్తుతం రూ.1,300కు నికరం చేసి కొనుగోలు చేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, ధాన్యం నిల్వ చేసే పరిస్థితులు లేకపోవడం, పంట రుణాల చెల్లింపు.., రెండో పంటకు పెట్టుబడులు తదితర ంశాలతో.. రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులు చెప్పిన ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించింది.



ట్రాక్టర్ల ద్వారా తీసుకు వచ్చిన ధాన్యం బస్తాలను లారీల్లో లోడ్ చేస్తున్న కూలీలు

దీంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పోలిస్తే రైతులు ఒక్కో బస్తాకు రూ.477 నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక లోపాలను సరిదిద్దడంలో జాప్యం వల్ల 8 వేల ఎకరాల్లో సుమారు 5 వేల ఎకరాల్లో పంట కోత పూర్తికాగా.. వచ్చిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టక తప్పలేదు. కేవలం కొద్దిమంది రైతులు మాత్రం.. ధాన్యాన్ని నిల్వ చేసుకునే సామర్థ్యం, సౌకర్యాలు ఉండటంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి.

హోరాహోరీగా ఏఎన్‌యూ వాలీబాల్ పోటీలు

నరసరావుపేట టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆచార్యా నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు బుధవారం హోరాహోరీగా సాగాయి. చలపతి ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై.. వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు విజయం సాధించింది. ఆర్‌వీఆర్ జూనియర్ కాలేజీపై.. ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల జట్టు.. ఏపీఆర్‌డీసీ నాగార్జున సాగర్ జట్టుపై.. నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కాలేజీ జట్టు.. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ టీమ్‌పై.. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ టీమ్ విజయం సాధించాయి. ఈ జట్లు లీగ్ స్టేజికి చేరుకున్నాయి. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, శ్రీచైతన్య కళాశాల డీన్ కృష్ణ, లక్ష్య కళాశాల డైరెక్టర్ హరిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు, ఎంఆర్‌కే సతీష్‌బాబు తదితరులు పోటీలను వీక్షించారు.



పోటీలలో పాల్గొంటున్న జట్లును అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు



వాలీబాల్ పోటీలో హోరాహోరీగా తలపడుతున్న జట్లు

సికింద్రాబాద్, అనకాపల్లి ప్రత్యేక రైళ్లు

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా సికింద్రాబాద్, అనకాపల్లి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 07055 సికింద్రాబాద్ - అనకాపల్లి ప్రత్యేక రైలు డిసెంబరు 4 నుంచి మార్చి 26వ తేదీ వరకు ప్రతి గురువారం రాత్రి 10.10 గంటలకు బయలుదేరి నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి మీదగా మరుసటి రోజు వేకువ జామునకు ముందు 3 గంటలకు గుంటూరు, ఉదయం 11 గంటలకు అనకాపల్లి చేరుకుంటుంది. 07056 అనకాపల్లి - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు డిసెంబరు 5 నుంచి మార్చి 3వ తేదీ వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.35 గంటలకు బయలుదేరి రాత్రి 11.50కి గుంటూరు, అర్ధరాత్రి దాటాక 12.48కి సత్తెనపల్లి, 1.23కి పిడుగురాళ్ల, 1.58కి నడికుడి, శనివారం ఉదయం 8.30కి సికింద్రాబాద్ చేరుకుంటుంది.



రాజ్యాంగ దినోత్సవంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ ప్రసాద్

ప్రపంచ దేశాల్లో మన రాజ్యాంగానికి

విశిష్ట స్థానం

● రాజ్యాంగ దినోత్సవంలో జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్

ఏఎన్‌యూ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలన్నింటిలోకి భారత రాజ్యాంగానికి విశిష్ట స్థానం ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. పార్లమెంటులో బలమున్నంత మాత్రాన ప్రభుత్వానికి ఇష్టానుసారంగా మార్పులు చేయడం లేదా దానిని విస్మరించి పరిపాలన చేయడానికి వీలు లేనివిధంగా రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగాన్ని రూ పొందించారన్నారు. రాజ్యాంగాన్ని సవరించే విషయంలో పార్లమెంటు అధికారమేమిటో కేశవానంద భారతి కేసు ఒక మలుపురాయిగా మిగిలిపోతుందన్నారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే లా రాజ్యాంగంలో ఏ మార్పులు జరిగినా అవి చెల్లనివిగా మారిపోతాయన్నారు. అందరం కలిసికట్టుగా దేశ సమగ్రత కోసం పాటుపడాలన్నారు. వర్సిటీలో తమకు మాజీ ఉపకులపతులు విజయనారా యణరెడ్డి, హరగోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ రంగయ్య అందించిన జ్ఞానాన్ని నేటి విద్యార్థులకి అందించడానికి ప్రస్తుతం సిద్ధంగా ఉన్నామన్నారు. వీసీ ప్రొఫెసర్ కే గంగాధర్ మాట్లాడుతూ దేశంలో ప్రతిఒక్కరికీ రాజ్యాంగం పవిత్ర గ్రంథం లాంటిదన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో అలాగే మూడు రాజధానుల వంటి చారిత్రాత్మక కేసులు నడిచినప్పుడు తాము రాజ్యాంగాన్ని పరిరక్షించే క్రమంలో ఎంతో నేర్చుకున్నామన్నారు. రెక్టార్ ప్రొఫెసర్ ఆర్ శివరామప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని అన్ని అంగాలను సమగ్రంగా నడుపుతున్న ఒకే ఒక్క ప్రధాన చట్టంగా మన రాజ్యాంగం ఉండటం ఎంతో విశేషమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వీరయ్య, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ లింగరాజు, హైకోర్టు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, వర్సిటీ న్యాయ సలహాదారు, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, న్యాయ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్ విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు. న్యాయ విభాగపు విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.

13న హిందూ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుంటూరు(విద్య), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ సెంటర్‌లోని హిందూ కళాశాలలో వచ్చే నెల 13న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి రామకృష్ణమూర్తి తెలిపారు. బుధవారం కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుకేషన్ చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

నేడే భూమి పూజ

(5వ పేజీ తరువాయి)

ఆలయం నిర్మించాలని 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా నది తీరాన అత్యద్భుతంగా ఆలయ నిర్మాణానికి 25.417 ఎకరాలు కేటాయించింది. ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక గత పాలకులు ఆలయ విస్తీర్ణాన్ని కుదించారు. కేటాయించిన భూమిలోనూ కోత పెట్టడంతో పాటు విస్తరణ పనులు రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం వేంకటేశ్వరస్వామికి దేవాలయం విస్తరణ పనులకు మళ్లీ శ్రీకారం చుట్టింది.

ఇక మేమెందుకు..?

(5వ పేజీ తరువాయి)

కోరంలేక వాయిదా వేశారు.

విద్యార్థులకు విద్యాజ్యోతి

జడ్పీ ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 15 నాటికి విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా తెలి పారు. నాలుగవ స్థాయీ సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. స్టడీ మెటీరియల్ సరఫరాకు ఇప్పటికే టెండర్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. మెటీరియల్ ఫైనల్ ప్రూఫింగ్ కోసం విద్యా శాఖ అధికారులకు పంపించామన్నారు. ఐదవ స్థాయీ సంఘ (మహిళా సంక్షేమం) సమావేశం తెనాలి జడ్పీటీసీ పిల్లి ఉమా ప్రణతి అధ్యక్షతన డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ చాంబర్‌లో జరిగింది. ఆరవ సాయీ సంఘ (సాంఘిక సంక్షేమం) సమావేశం జడ్పీ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ అధ్యక్షతన సీఈఓ వీర్ల జ్యోతి బసు చాబర్‌లో జరిగింది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీలు ఓబుల్ రెడ్డి, జే వెంకట శివయ్య

ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానంటున్న ఎంపీడీవో

ఒకటవ స్థాయీ సంఘం సమావేశంలో నాదెండ్ల జడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు ఆసక్తికరమైన విషయాన్ని ప్రస్తావించారు. అక్కడ ఒక వేలం పాట నిర్వహించే విషయం లో ఎంపీడీఓ జడ్పీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆరోపించారు. ఈ విషయం గురించి తాను మాట్లాడుతుంటే తనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానని ఎంపీడీవో బెదిరించడం అంటే మండలంలో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. అసలు కనీస సమాచారం లేకుండా జరిగిన సదరు వేలం పాటను రద్దు చేసి జడ్పీలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నిధులు రాబట్టడంలో విఫలం

గుంటూరు జిల్లా పరిషత్‌కు రావాల్సిన నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని రొంపిచర్ల జడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి ఆరోపించారు. సమావేశాల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. జడ్పీకి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.23 కోట్లు రావాల్సి ఉండగా.. కేవలం రూ.9 కోట్లు మాత్రమే వచ్చాయన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి గడచిన 18 నెలల్లో రూ. 35 కోట్లు రావాల్సి ఉండగా కేవలం రూ.41 లక్షలు మాత్రమే వచ్చాయని చెప్పారు. రెవెన్యూ మంత్రి జిల్లాలో ఉన్నా ఎందుకు ఆయనను కలిసి వినతి పత్రం అందజేసి నిధులు విడుదల చేయించలేదని ప్రశ్నించారు.

రానున్న 40 రోజుల్లో..

● 30 లక్షల మిర్చి టిక్కీల విక్రయం జరిగేనా.? ● సంక్రాంతి నుంచి యార్డులో సీజన్ ఆరంభం ● కోల్డ్ స్టోరేజ్‌లలో నేటికీ 40 లక్షల టిక్కీల నిల్వ

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మిర్చి సీజన్ మరో 40 పని దినాల్లోకి వచ్చేసింది. అయినప్పటికీ కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉన్న మిర్చి టిక్కీలు ఇంకా తరగడం లేదు. గతేడాది రైతులు, స్టాకిస్టులు భారీగా మిర్చి టిక్కీలు నిల్వ చేయడం, అంతకు ముందు సంవత్సరం నిల్వలు కారణంగా నేటికీ గుంటూరు, ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని శీతల గిడ్డంగుల్లో 40 లక్షల మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు మార్కెటింగ్ వర్గాలు లెక్కించాయి. ఏటా కోల్డ్ స్టోరేజ్‌లలో 10 లక్షల మిర్చి టిక్కీల నిల్వతో సీజన్ ప్రారంభమవుతుంది. అప్పుడు కొత్తగా వచ్చే మిరపకాయలు, స్టోరేజ్‌లలో నుంచి బయటకు తీసుకొచ్చినవి కలిపి విక్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో రాబోయే నెలా 10 రోజుల్లో కనీసం 30 లక్షల మిర్చి టిక్కీలు విక్రయం జరిగితే సీజన్‌లో ఎలాంటి సమస్య ఉండదు. లేకుంటే సీజన్ ప్రారంభం నుంచే నాన్‌ఏసీ, ఏసీ మిరపకాయలు యార్డుకు వస్తే ధరలు తగ్గే ప్రమాదం పొంచి ఉంటుంది.

40 లక్షల మిర్చి టిక్కీల నిల్వ

గత మిర్చి సీజన్‌లో ఎప్పుడూ లేని విధంగా గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో మిర్చి ధరలు పతనం అయ్యాయి. ఒక దశలో క్వింటాల్ ధర రూ.9 వేలకు తగ్గిపోయింది. దాంతో రైతులు పలుమార్లు రోడ్డెక్కి ఆందోళనలు నిర్వహించారు. అయినప్పటికీ ధరలు పెరగకపోవడంతో రైతులు, స్టాకిస్టులు ఈ ఏడాది మే నెలకు ముందే మిర్చిని కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ చేశారు. అంతకు ముందు కూడా ఇదే పరిస్థితి ఉన్న కారణంగా ఈ సంవత్సరం జూన్ నెల రెండో వారం నాటికి గుంటూరు, ప్రత్తిపాడు పరిధిలోని శీతల గిడ్డంగుల్లో 75 లక్షల టిక్కీల వరకు స్టాక్ ఉండి పోయింది. అయితే ఆ తర్వాత అమ్మకాలు ఆశాజనకంగా జరగడంతో ఇప్పటి వరకు 35 లక్షల టిక్కీలు స్టోరేజ్‌ల నుంచి బయటకు తీసి విక్రయించారు. నేటికీ గుంటూరు ఏఎంసీ పరిధిలోని 34 కోల్డ్ స్టోరేజ్‌లలో 10,60,790 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు అధికారులు డేటా తీశారు. ప్రత్తిపాడు పరిధిలో కోల్డ్‌స్టోరేజ్‌లు 60కి పైగా ఉన్న కారణంగా వాటి ల్లో 29 లక్షల టిక్కీలు ఉండొచ్చని అక్కడి ఏఎంసీ అధికారుల ద్వారా వివరాలు తీసుకొన్నారు.



రోజుకు 70వేల టిక్కీల విక్రయం జరిగేనా..

రెండు ఏఎంసీల పరిధిలోని కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వఉన్న మిర్చి టిక్కీలు గుంటూరు మిర్చి యార్డుకే విక్రయానికి తీసుకొస్తారు. ఈ నేపథ్యంలో రాబోయే 40 రోజులు ఎంతో కీలకమని అధికారవర్గాలు భావిస్తోన్నాయి. కొనుగోళ్లు పెంచాలని ట్రేడర్లను అధికారులు కోరుతున్నారు. సీజన్ నాటికి 10 లక్షల మిర్చి టిక్కీలకు మించి స్టోరేజ్‌లలో నిల్వవుండ కుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ప్రస్తుతం రోజుకు 50 వేల టిక్కీలకు కొంచెం అటు ఇటుగా విక్రయం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోజుకు కనీసం 60 వేల నుంచి 70 వేల టిక్కీల విక్రయం జరిగితే సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అంచనా వేస్తున్నారు.

సీజ్ వాహనాలకు వేలం


వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొత్తపేట(చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీజ్ చేసిన ఒక లారీ, స్కూటీకు సంబంధించి బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేలం జరిగింది. అశోక్ లేలాండ్ లారీను రూ.2.80 లక్షలకు వేలం ప్రారంభించగా రూ.3.40 లక్షలకు విక్రయించారు. అలాగే స్కూటీను రూ.39 వేలకు వేలం పెట్టగా రూ.41 వేలకు విక్రయించినట్లు సీఐ తెలిపారు.

ఇక మేమెందుకు..?

(5వ పేజీ తరువాయి)
కోరం లేక వాయిదా వేశారు.

విద్యార్థులకు విద్యాజ్యోతి

జడ్పీ ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 15 నాటికి విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా తెలిపారు. నాలుగవ స్థాయీ సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. స్టడీ మెటీరియల్ సరఫరాకు ఇప్పటికే టెండర్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. మెటీరియల్ ఫైనల్ ప్రూఫింగ్ కోసం విద్యాశాఖ అధికారులకు పంపించామన్నారు. ఐదవ స్థాయీ సంఘ (మహిళా సంక్షేమం) సమావేశం తెనాలి జడ్పీటీసీ పిల్లి ఉమా ప్రణతి అధ్యక్షతన డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ చాంబర్‌లో జరిగింది.ఆరవ స్థాయీ సంఘ (సాంఘిక సంక్షేమం) సమావేశం జడ్పీ వైస్ చైర్మన్ అనురాధ అధ్యక్షతన సీఈఓ వీర్ల జ్యోతి బసు చాంబర్‌లో జరిగింది.

ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానంటున్న ఎంపీడీవో

ఒకటవ స్థాయీ సంఘం సమావేశంలో నాదెండ్ల జడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు ఆసక్తికరమైన విషయాన్ని ప్రస్తావించారు. అక్కడ ఒక వేలం పాట నిర్వహించే విషయం లో ఎంపీడీఓ జడ్పీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆరోపించారు. ఈ విషయం గురించి తాను మాట్లాడుతుంటే తనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానని ఎంపీడీవో బెదిరించడం అంటే మండలంలో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. అసలు కనీస సమాచారం లేకుండా జరిగిన సదరు వేలం పాటను రద్దు చేసి జడ్పీలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నిధులు రాబట్టడంలో విఫలం

గుంటూరు జిల్లా పరిషత్‌కు రావాల్సిన నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని రొంపిచర్ల జడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి ఆరోపించారు. సమావేశాల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. జడ్పీకి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.23 కోట్లు రావాల్సి ఉండగా.. కేవలం రూ.9 కోట్లు మాత్రమే వచ్చాయాన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి గడచిన 18 నెలల్లో రూ. 35 కోట్లు రావాల్సి ఉండగా కేవలం రూ.41 లక్షలు మాత్రమే వచ్చాయని చెప్పారు. రెవెన్యూ మంత్రి జిల్లాలో ఉన్నా ఎందుకు ఆయనను కలిసి వినతి పత్రం అందజేసి నిధులు విడుదల చేయించలేదని ప్రశ్నించారు.

నేడే భూమి పూజ

(5వ పేజీ తరువాయి)
ఆలయం నిర్మించాలని 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా నది తీరాన అత్యద్భుతంగా ఆలయ నిర్మాణానికి 25.417 ఎకరాలు కేటాయించింది. ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక గత పాలకులు ఆలయ విస్తీర్ణాన్ని కుదించారు. కేటాయించిన భూమి లోనూ కోత పెట్టడంతో పాటు విస్తరణ పనులు రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం వేంకటేశ్వరస్వామికి దేవాలయం విస్తరణ పనులకు మళ్లీ శ్రీకారం చుట్టింది.

నిబంధనలు అతిక్రమించిన ఆక్వా చెరువులపై చర్యలు

● మత్స్యశాఖ ఏడీ శ్రీనివాసరావు

నాగులుప్పలపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిబంధనలు అతిక్రమించి సాగుచేస్తున్న ఆక్వా చెరువులపై చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ ఏడీ సంగాని శ్రీనివాసరావు తెలిపారు. అమ్మనబ్రోలు సమీపంలో సాగు చేస్తున్న రొయ్యల చెరువుల వల్ల తాగునీరు కలుషితమవుతున్నాయని పలువురు గ్రామస్థులు కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. దాంతో మత్స్యశాఖ ఏడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాలుష్యనియంత్రణ, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా అమ్మనబ్రోలు సమీపంలోని రొయ్యల చెరువులను బుధవారం తనిఖీ చేశారు. చెరువుల నుంచి వచ్చే వ్యర్థాలు నేరుగా గుండ్లకమ్మ నది, ఉలిచి చెక్‌డ్యాంలో కలిసి తాగునీరు కలుషితమవుతున్నాయని గుర్తించినట్లు ఏడీ తెలిపారు. కోస్టల్ ఆక్వా అథారిటీ నిబంధనల ప్రకారం చెరువుల నుంచి వచ్చే వ్యర్థాలు తాగునీటి వనరులలో కలువకుండా ప్రత్యేకంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని, ఇక్కడ అలా జరగడం లేదన్నారు.

స్థలమూ.. రుణమూ...

● భూమిలేని పేదలకు ప్రభుత్వ వరం!
● మూడు సెంట్ల స్థలంతోపాటు రుణం పొందేలా చర్యలు
● ఆధార్, నరేగా జాబ్ కార్డు ఉంటే చాలు
● పీఎంఏవై గ్రామీణ్‌లో దరఖాస్తుకు అవకాశం
● మూడు జిల్లాల్లో 36వేల మంది దరఖాస్తు..
● నాలుగు రోజుల్లో ముగియనున్న గడువు



గుంటూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): నివాస స్థలం లేని గ్రామీణ ప్రాంత పేదలకు ప్రతి ఒక్కరికీ 3 సెంట్ల స్థలాన్ని ఇస్తానని ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి, అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు త్వరలో అర్హులైన పేదలకు ప్రభుత్వం మూడు సెంట్ల స్థలం ఇస్తానని చెబుతోంది. వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై)-గ్రామీణ పథకం కింద గృహ రుణాలు అందించి చేయూతగా నిలవాలని ప్రభుత్వం భావిస్తోంది. స్థలం వచ్చిన తరువాత దరఖాస్తు చేసుకుని, అది ఓకే అవడానికి సమయం పట్టే అవకాశం ఉండడంతో ముందస్తుగానే స్థలం లేని పేదలను కూడా పీఎంఏవై-జీ కింద గృహరుణానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. అయితే ఈ విషయంపై సామాన్య ప్రజలకు తగినంత అవగాహన లేకుండా పోయింది. అందువల్ల వారంతా ఈ దరఖాస్తు ప్రక్రియకు దూరంగా ఉన్నారు. అలాంటివారికి కూడా అవగాహన కల్పించి, వారితో కూడా దరఖాస్తులు చేసుకునేలా గృహ నిర్మాణ శాఖను, సచివాలయ సిబ్బందిని సిద్ధం చేసింది.

● మూడు జిల్లాల్లో 36వేల దరఖాస్తులు

ఇప్పటి వరకూ గుంటూరు జిల్లాలో 5,600 మంది, బాపట్ల జిల్లాలో 9,600 మంది, పల్నాడు జిల్లాలో 21,000 మంది ఈ స్కీము కింద దరఖాస్తు చేసుకున్నారు. గుంటూరులో సీఆర్డీఏ, మున్సిపల్ కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండడంతో దరఖాస్తులు ఒకింత తక్కువగా వచ్చాయి. పల్నాడు జిల్లాలో అత్యధికంగా 21వేల మంది దరఖాస్తులు చేసుకోగా, ఇంకా 28వేల మంది దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. బాపట్ల జిల్లాలో కూడా మరో 15వేల మంది వరకూ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు చెబుతున్నారు. అలాంటి వారందరినీ ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకునేలా చేయాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

● దరఖాస్తు.. చాలా సులభం!

పీఎంఏవై గ్రామీణ దరఖాస్తు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసింది. సమీపంలోని సచివాలయానికి వెళ్లిగానీ, సొంతంగా గృహనిర్మాణ శాఖ వెబ్‌సైట్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. దరఖాస్తుకు కావాల్సిందల్లా సదరు లబ్ధిదారుడి ఆధార్ కార్డు, గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా) జాబ్ కార్డు మాత్రమే. ఇంటి స్థలం లేకపోయినా, ఈ రెండింటినీ ఆధారం చేసుకుని దరఖాస్తును ప్రాసెస్ చేసేలా గృహనిర్మాణ శాఖ చర్యలు తీసుకుంది. కాగా జాబ్ కార్డు పొందే ప్రక్రియను కూడా సులభతరం చేసింది. ఎంపీడీఓ లాగిన్ ద్వారా అందించే ఈ జాబ్ కార్డును రెండే గంటల్లో అందించేలా చర్యలు తీసుకున్నారు. నవంబరు 30వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇలాంటి వెసులుబాట్లు కల్పించి సాధ్యమైనన్ని ఎక్కువ దరఖాస్తులు కేంద్రానికి వెళ్లేలా ప్రయత్నిస్తున్నారు. త్వరలో ప్రభుత్వం ఇచ్చే మూడు సెంట్ల పట్టా వివరాలను నమోదు చేసి ఇంటి నిర్మాణ ప్రక్రియను కూడా త్వరితగతిని ప్రారంభించేలా చేస్తున్నారు.

రైతన్న కోసమే ప్రజా ప్రభుత్వం

బుర్లవారిపాలెంలో ప్రతి ఇంటికీ వెళ్లిన ఎమ్మెల్యే కొండయ్య


ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

బుర్లవారిపాలెం(చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రైతన్నల అభ్యున్నతి కోసమే ప్రజాప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చెప్పారు. బుధవారం చీరాల మండల పరిధిలోని బుర్లవారిపాలెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈక్రమంలో ఎమ్మెల్యే ప్రతి అన్నదాత ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భరోసాకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని ఎరువుల దుకాణాన్ని పరిశీలించి యూరియా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే విక్రయాలు జరగాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఏడీఏ రత్నకుమారి, ఏవో నిర్మలాదేవీ, ఏఎంసీ చైర్మన్ జనార్దనరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై.. కలెక్టర్ సీరియస్

(5వ పేజీ తరువాయి)
ఉదాసీనతను ఉపేక్షించే ప్రసక్తే లేదనే కలెక్టర్ హెచ్చరించారు.

ప్రత్యేక బృందాలు

ధాన్యం కొనుగోళ్ల అంకాన్ని పర్యవేక్షించడానికే పది మంది అధికారులతో ప్రత్యేక బృందాన్ని కలెక్టర్ వినోద్‌కుమార్ నియమించారు. కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సారథ్యంలో ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఏఎం, అగ్రికల్చరల్ ఏడీ టీంలో సభ్యులుగా ఉండనున్నారు. అదే విధంగా ఏడుగురు బృందంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను నియమించారు. బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు సంయుక్తగా ఈ టీమ్‌కు సారథ్యం వహిస్తారు. వీరితో పాటు మరో ఆరుగురు అధికారులు ఇందులో సభ్యులుగా ఉంటూ ధాన్యం కొనుగోళ్లను నిత్యం పర్యవేక్షించనున్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆకస్మిక తనిఖీలు చేయడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలుండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు బుధవారమే బాపట్ల పట్టణంలోని మిల్లుల్లో తనిఖీలకు దిగారు.

సివిల్ సప్లయీస్ డీఎం తొలగింపు

సివిల్ సప్లయీస్ విభాగం విజయవాడ జోనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. శివపార్వతి బాపట్ల ఇన్‌చార్జి డీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఆమె పనితీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న కలెక్టర్ డీఎం బాధ్యతల నుంచి తప్పించారు. గతంలో రెండేళ్ల ఇక్కడ సివిల్ సప్లయీస్ డీఎంగా విధులు నిర్వహించిన వి. శ్రీలక్ష్మిని పూర్తి స్థాయి డీఎంగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. శ్రీలక్ష్మి గురువారం బాధ్యతలు తీసుకోనున్నారు.

కీచక ఉపాధ్యాయుడికి బుద్ధిచెప్పారు

విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు గుర్తింపు
ఇక నుంచి కాలేజీకి రావద్దంటూ హెచ్చరిక

నాగులుప్పలపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి విద్యార్థినుల తల్లిదండ్రులు తగిన బుద్ధి చెప్పిన సంఘటన మండలంలోని బి.నిడమానూరు గ్రామంలో జరిగింది. బాధిత తల్లిదండ్రులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు..

గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న హైస్కూల్ ప్లస్ మహిళా కళాశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థినులు ఐదుగురు, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 13మంది చదువుతున్నారు. సదరు కళాశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఓ టీచర్ గత కొద్దిరోజుల నుంచి తన పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నాడని ఓ విద్యార్థిని తల్లికి ఫిర్యాదు చేసింది. ఈక్రమంలో సదరు ఉపాధ్యాయుడిని నిలదీసేందుకు కళాశాలకు వెళ్లగా అతను విధులకు రాలేదు. దీంతో పెద్దమనుషులు, తల్లిదండ్రులు పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు సమక్షంలో బుధవారం కళాశాల వద్దకు అతనిని పిలిపించారు. అందరి సమక్షంలో అతనిని నిలదీయడంతో ఫిర్యాదు చేసిన బాలికతోపాటు పలువురు విద్యార్థినులు సైతం తమతో కూడా అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. దీంతో కోపోద్రిక్తులైన తల్లిదండ్రులు, స్థానికులు ఆ ఉపాధ్యాయుడిని చితకబాదినట్లు సమాచారం. ఆ తర్వాత బాధిత విద్యార్థినులకు క్షమాపణలు చెప్పించి ఇకపై కళాశాలకు రావద్దని హెచ్చరించి పంపించినట్లు తెలిసింది. జరిగిన ఘటనపై విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రజియాసుల్తానా తెలిపారు.

జిల్లా సంబరం

పునర్విభజనపై హర్షాతిరేకాలు
సంబరాలు చేసుకుంటున్న పశ్చిమ ప్రాంత ప్రజానీకం
పలుచోట్ల సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం
'దర్శి' ప్రజలలో ఆనందం
తిరిగి ప్రకాశంలో చేరికపై అద్దంకి, కందుకూరు ప్రాంత ప్రజలు ఆనందం
రెవెన్యూ డివిజన్ విషయంలో గిద్దలూరువాసుల్లో అసంతృప్తి

జిల్లా పునర్విభజన విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న తాజా నిర్ణయంపై ఉమ్మడి జిల్లా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడంతో వారు సంతోషంలో సంబరాలు చేసుకుంటూ ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఉండే ప్రకాశం జిల్లాలోకి తిరిగి చేర్చడంపై కందుకూరు, అద్దంకి నియోజకవర్గాల ప్రజానీకం అలాగే తమ ప్రాంతాన్ని ప్రకాశంలోనే కొనసాగించడం పట్ల దర్శి ప్రాంత ప్రజలు ఆనందంగా ఉన్నారు. అదే సమయంలో ప్రత్యేక జిల్లా ఏర్పాటుపై ఆనందంగా ఉన్నా రెవెన్యూ డివిజన్ విషయంలో తమకు అన్యాయం జరిగిందని గిద్దలూరు ప్రాంత ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

ఒంగోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో నూతనోత్సాహం నెలకొంది. ముఖ్యంగా పశ్చిమ ప్రాంత వాసులు సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం చిత్రపటాలకు పాలాభిషేకాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో జిల్లాలో పునర్విభజనపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులపై సుదీర్ఘంగా సమీక్షించి తుది నిర్ణయాన్ని సీఎం చంద్రబాబునాయుడు తీసుకున్న విషయం విదితమే. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలకు అదనంగా మరో మూడు జిల్లాలు, అలాగే కొత్తగా నాలుగు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ 17 జిల్లాల్లో వివిధ ప్రాంతాల సర్దుబాట్లకు అనుమతించారు. అలాంటి సర్దుబాట్లు, కొత్తవాటి ఏర్పాటులో ప్రధాన భాగస్వామ్యం మన జిల్లాకు అధికంగా ఉంది. ప్రస్తుతం ఒంగోలు కేంద్రంగా ఎనిమిది నియోజకవర్గాలతో ఉన్న మన జిల్లాలో పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, కనిగిరి నియోజకవర్గాలను మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లాగా ప్రకటించారు. అలాగే మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో మార్కాపురం, వైపాలెం నియోజకవర్గంలోని మండలాలు, కనిగిరి డివిజన్‌లోకి కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గంలోని మండలాలు కేటాయించారు. అలా నాలుగు నియోజకవర్గాలు, రెండు రెవెన్యూ డివిజన్లు, 21 మండలాలతో కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుంది.

ప్రకాశంలో మూడు డివిజన్లు

ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి దర్శితోపాటు గతంలో నెల్లూరు జిల్లాలోకి వెళ్లిన కందుకూరు, బాపట్ల జిల్లాలోకి వెళ్లిన అద్దంకిలను కలిపి ప్రకాశం జిల్లాగా ఉండనుంది. ఈ పరిధిలో ఇప్పటికే ఉన్న ఒంగోలు, కందుకూరులతో పాటు కొత్తగా అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని పది మండలాలను అందులో ఉంచుతున్నారు. అదే సమయంలో కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు, మర్రిపూడి మండలాలను కందుకూరు డివిజన్‌లోకి తిరిగి చేర్చారు. అలా ఒంగోలు కేంద్రంగా మన జిల్లా విషయంలో అన్ని ప్రాంతాల ప్రజలకు సంతృప్తికరంగానే ఉంది. స్థానిక ప్రజల ఆకాంక్షలకు ప్రభుత్వం, సీఎం ఒకే చెప్పారు. అలాగే జిల్లా ఏర్పాటు విషయంలో పశ్చిమ ప్రాంతంలోనూ పూర్తి సంతృప్తిని ఆ ప్రాంత ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల కాలంగా తాము ఎదురు చూస్తున్న మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. గతరాత్రి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతోపాటు భారీగా సంబరాలు చేశారు. బుధవారం వైపాలెంలో టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు నేతృత్వంలో వేడుకలు నిర్వహించగా, మార్కాపురంలో బీజేపీ శ్రేణులు, కంభంలో వివిధ వర్గాల వారు సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

గిద్దలూరుకు డివిజన్ సమస్య

గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు మాత్రం మార్కాపురం జిల్లా ఏర్పాటుపై సంతృప్తితో ఉన్నప్పటికి తమ ఎమ్మెల్యే కోరిన ప్రకారం గిద్దలూరు రెవెన్యూ డివిజన్ ఇవ్వకపోవడమే కాక దగ్గరగా ఉండే మార్కాపురం కాకుండా దూరంగా ఉండే కనిగిరి డివిజన్‌లో కలపడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఈ విషయంలో ఆ ప్రాంత ప్రజల ఆలోచన సరైనదేగానే భావించాల్సిన ఉంది. కాగా కనిగిరిలో ఇప్పటికే రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఉండటంతో గిద్దలూరు ప్రాంతాన్ని అందులో చేర్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలు మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయి. ఆయా మండలకేంద్రాలు మార్కాపురానికి 25 నుంచి 65 కి.మీ. దూరం లోపుగా ఉండటమే కాక రెండు ప్రధాన జాతీయ రహదారులు, నిత్యం బస్సు సర్వీసులు ఇతర రవాణా సౌకర్యాలతో రాకపోకలు సులువుగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఆరు మండలాలను కనిగిరి డివిజన్‌లో కలపడంతో వారు రవాణా విషయంలో తీవ్ర సమస్యగా భావిస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గం నుంచి నేరుగా కనిగిరికి రోడ్డు సౌకర్యం లేదు. గిద్దలూరు నుంచి కనిగిరి వెళ్లాలంటే నంద్యాల-ఒంగోలు రహదారిలో చిన్నారికట్ల జంక్షన్ వరకు వచ్చి తిరిగి మరో 30కి.మీ లోపలికి వెళ్లాలి. దాదాపు 100 కిలోమీటర్లకుపైగా దూరం ఉంటుంది. ఇతర మండలాల నుంచి అదే రహదారిలో ప్రయాణం చేయాలి. నేరుగా వెళ్లేందుకు ఒక బస్సు సౌకర్యం కూడా లేని పరిస్థితి. భూ సమస్యలు అధికంగా ఉండే గిద్దలూరు ప్రాంత వాసులకు రెవెన్యూ డివిజన్ దూరం కావడం, రవాణా సౌకర్యం సరిగా లేకపోవడం తీవ్ర ప్రతికూల పరిస్థితి.

డివిజన్ కావాలి లేదా మార్కాపురంలోనే ఉంచండి

ప్రస్తుతం మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పడుతుండగా గిద్దలూరు వాసులు ఎక్కడి నుంచైనా జిల్లా కేంద్రానికి ఏ సమయంలోనైనా గంట వ్యవధిలో చేరుకునే అవకాశం ఉంది. అదే కనిగిరికి వెళ్లి రావాలంటే ఒక రోజు పట్టే పరిస్థితి. దీనిపై ఆ ప్రాంత ప్రజలు అసంతృప్తితో కనిపిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే మార్కాపురం జిల్లా ఏర్పాటు వల్ల కలిగిన ఉత్సాహం కన్నా కనిగిరి డివిజన్‌లో చేర్చిన అసంతృప్తే అధికంగా కనిపిస్తోంది. ఈ ప్రతికూల పరిస్థితిని గుర్తించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గిద్దలూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కోసం శాయశక్తులా ప్రయత్నం చేశారు. మంత్రివర్గ ఉపసంఘంతో చర్చించగా తొలుత సానుకూలత వ్యక్తం చేసినప్పటికి చివరకు సాకారం కాలేదు. కాగా తమ ఎమ్మెల్యే కోరిన విధంగా గిద్దలూరు డివిజన్ ఏర్పాటు చేయాలని, అలా సాధ్యంకాని పక్షంలో ఇప్పటివరకు ఉన్న విధంగా మార్కాపురం డివిజన్‌లోనే తమ ప్రాంతాన్ని కొనసాగించాలన్న బలమైన ఆకాంక్ష ఆ ప్రాంత ప్రజల్లో కనిపిస్తోంది.

అవీఇవీ

సీపీఐ కార్యాలయం ఎదుట విద్యుత్ టవర్‌ను తొలగించాలి

అద్దంకిటౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : అద్దంకి సీపీఐ కార్యాలయం గేటు ఎదుట ఆనాలోచితంగా ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్‌ను వెంటనే తొలగించాలని బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ విద్యుత్‌శాఖ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక శింగరకొండరోడ్డులోని విద్యుత్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతు సీపీఐ కార్యాలయం ఎదుట విద్యుత్ టవర్‌ను ఏర్పాటు చేయడంపై తాము మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, ఆంజనేయులు, గల్లా కోటేశ్వరరావు, అహరోను, శ్రీరామమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దళితవాడను పంచాయతీగా ఏర్పాటుచేయాలి

మార్టూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : ప్రతి దళితవాడను పంచాయతీలుగా ఏర్పాటుచేయాలని, గ్రామస్థాయిలో దళితులు సంఘటితంగా బలపడాలన్నదే తమ లక్ష్యమని అడిషనల్ డీజీపీ పీవీ సునిల్‌కుమార్ చెప్పారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి మార్టూరులో నేతాజీనగర్, రామ్‌నగర్‌లో కూడలిలో యువకులు ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన సునీల్ కుమార్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన దళితవర్గాలు అందరితో సమానంగా కలిసి పోవాలని, అధికార భాగస్వామ్యం పొందాలన్నదే డాక్టరు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రధాన ఉద్దేశమన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ రాజ్యాంగానికి అనుకూలంగా పాలకులు నడచుకోవాలన్నారు. తొలుత మార్టూరు సెంటరు నుంచి సునిల్ కుమార్‌కు యువకులు ర్యాలీగా ద్విచక్రవాహనాలతో వెళ్లి స్వాగతం పలికారు. తరువాత ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండవీటి కొండలరావు, జీ సుందరం, జాన్, పూతలపాటి ప్రభాకర్, మైలా చిన్న నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి కల్యాణ మహోత్సవం


స్వామి కల్యాణ తంతును పూర్తి చేస్తున్న అర్చకులు

పర్చూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు శివారు గ్రామ పొలిమేరలోని స్వామివారి పుట్ట వద్ద వేంచేసియున్న శ్రీవల్లీదేవసేనా సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శ్రీ సువర్చలా సమేత శ్రీప్రసన్నాంజనేయస్వామివ్లా కల్యాణ మహోత్సవం బుధవారం అత్యంత ఘనంగా జరిగింది. ఆలయ 50వ వార్షిక జయంతి సందర్భంగా స్వామివార్లకు వేడుకలు నిర్వహించారు. ఆయాగ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి వేడుకలను తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ నేతృత్వంలో అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయల కమిటీ అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, కార్యదర్శి మువ్వల వెంకట రామసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోలాట భజన కార్యక్రమాలు అలరించాయి.

వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న గోపాలకృష్ణమూర్తి దంపతులు

అద్దంకి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణంలో కాలువ కట్ట మీద నివాసం ఉండే 30 మంది వృద్ధులు, వితంతువులకు బుధవారం రాత్రి 4వ వార్డు కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ గోపాలకృష్ణమూర్తి దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. కాలువకట్ట చర్చి వద్ద నిర్వహించిన కూటముల ముగింపు సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ధర్మకర్తల మండలి సభ్యురాలు వెంకటరత్నం పాల్గొన్నారు.

చీరాల ప్రజల ఆశాజ్యోతి కోటయ్య

ఘనంగా ప్రగడ 30వ వర్ధంతి


కోటయ్యకు నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు

చీరాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : చీరాల ప్రజల సమస్యల కోసం అహర్నిశలు శ్రమించి, చిరకాల ఆశాజ్యోతిగా ప్రగడ కోటయ్య మిగిలారని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం ప్రజాబంధు ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చీరాలకు మూడు దఫాలు ఎమ్మెల్యేగా, ఒకమారు ఎంఎల్‌సీగా పనిచేసి అభివృద్ధి పథంలో చీరాలను ఉంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో దామర్ల శ్రీకృష్ణ, బి. పరంజ్యోతి, జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ హైమ సుబ్బారావు, గోసాల ఆశీర్వాదం, చుండూరి వాసు, మాచర్ల మోహన్‌రావు, గొర్రెపాటి రవికుమార్ పాల్గొన్నారు.

శింగరకొండ అభివృద్ధికి పూర్తి సహకారం

టీటీడీ పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి

అద్దంకి,నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : శింగరకొండ అభివృద్ధికి పూర్తి సహకారం అందింస్తానని టీటీడీ పాలక మండలి సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి చెప్పారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో పనబాక లక్ష్మీ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం పనబాక లక్ష్మిని పూజారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆశీర్వదించి సత్కరించారు. శింగరకొండలో జరిగిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులు నూతి ప్రసాద్, పద్మజ, వెంకటరత్నం, నాగమ్మ, బత్తుల చంద్రశేఖర్, ఆకుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే సురేంద్ర, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు అనంతరం పనబాక లక్ష్మితో నేతలు, ధర్మకర్తల మండలి సభ్యులు

రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు

కోలలపూడి, కొణికి గ్రామాలలో ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

సీఎం చంద్రబాబుకు, మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, నవంబరు26(ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ వల్ల పర్చూరు నియోజకవర్గానికి రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయి. మార్టూరు మండలంలోని కోలలపూడి, ఇంకొల్లు మండలంలోని కొణికి గ్రామాలకు వీటిని మంజూరుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వాస్తవంగా కోలలపూడి, బొల్లాపల్లి గ్రామాల మధ్య, కొణికి గ్రామం పరిధిలో ఏళ్ల తరబడి రైతులు, ఇంటి వినియోగదారులు తరచూ విద్యుత్ సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్‌ఫారంలు తరచూ కాలిపోవడం, లోవోల్టేజీ సమస్య, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సరఫరాలో లోపం జరుగుతుండడంతో బోర్లు, బావులు, మోటార్లు సక్రమంగా పనిచేయకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోజు రోజుకూ విద్యుత్ కనెక్షన్లు పెరుగుతుండడం, పాత విద్యుత్ లైన్లు దెబ్బతినడం తదితర సమస్యలను ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజానీకం, అక్కడ స్థానికంగా టీడీపీ నాయకులు పలుసార్లు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి విద్యుత్ సమస్యను తీసుకువచ్చారు. అత్యవసరంగా నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరుచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఏలూరి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సబ్‌స్టేషన్లు మంజూరుతో రైతులకు భారీ ప్రయోజనాలు చేకూరనున్నాయని, అంతేగాక కొత్తగా చిన్న పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉంటుందని, పరిశ్రమలకు తోడ్పాటుగా ఉంటుందని, కొంతమందికి ఉపాధి అవకాశాలను కలగచేసినట్లుగా ఉంటుందని ఏలూరి ప్రభుత్వానికి ప్రత్యేకంగా వినతిపత్రం పంపించారు. ఈ మేరకు రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరుకావడంతో ప్రజలు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఏలూరికి అభినందనలు తెలియచేశారు. అదేవిధంగా రెండు సబ్‌స్టేషన్లు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రిచంద్రబాబుకు, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు ఎమ్మెల్యే ఏలూరి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

కారు, మోటార్ సైకిల్ ఢీ

మోటార్ సైక్లిస్టులకు గాయాలు



గాయపడిన మోటార్ సైకిలిస్టు

మేదరమెట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గుడిపాడు సమీపం జాతీయ రహదారిలోని అత్యవసర జరిగిన ప్రమాదంలో మోటార్ సైకలిస్టులకు గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం విజయవాడ నుంచి కడప జిల్లా బద్వేల్‌కు వెళ్తున్న కారు, మోటార్ సైకిల్‌ను ఢీకొన్నాయి. ఈ సంఘటనలో మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. చిలకలూరిపేట మండలం గణపరం నుంచి మోటార్ సైకిల్‌పై ప్రమాద బారినపడ్డారు. హైవే పోలీసులు గాయపడిన వ్యక్తులను హాస్పిటల్‌కు తరలించారు. బద్వేల్‌కు చెందిన కారు డ్రైవర్ మురళికి ఎటువంటి గాయాలు కాలేదు.

మందుబాబుకు జరిమానా

అద్దంకి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : మద్యం సేవించి కోళ్ల వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తిని బుధవారం అద్దంకి కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి అఖిల రూ.3 వేలు జరిమానా విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

నేడు చెన్నుపల్లిలో మంత్రి రవికుమార్ పర్యటన

బల్లికురవ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెన్నుపల్లిలో గురువారం జరగనున్న రైతన్నా- మీకోసం కార్యక్రమానికి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సాయంత్రం 3-30 గంటలకు చెన్నుపల్లి, 4-30 గంటలకు గుంటుపల్లి, 5 గంటలకు అంబడిపూడి, 5-30 గంటలకు కొత్తమల్లాయపాలెం, 6 గంటలకు కొప్పెరపాలెం, 6-30 గంటలకు మార్టూరులో జరిగే కార్యక్రమాలకు మంత్రి పాల్గొంటారని అధికారులు తెలిపారు.

ఆక్రమణదారులకు నోటీసులు

వాడరేవు-పిడుగురాళ్ల హైవేకి ఇరు వైపులా ఆక్రమణలు తొలగించి కాలువల ఏర్పాటుకు చర్యలు

కలెక్టర్ ఆదేశాలతో కదలిన యంత్రాంగం

ఇటీవల తుఫాన్ మిగిల్చిన నష్టం మళ్లీ కలగకుండా చర్యలు

నేడు విచారణ



పర్చూరు వాగు సమీపంలో కొలతలు వేసి హద్దులు నిర్ణయిస్తున్న అధికారులు(ఫైల్)

పర్చూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి(167ఏ)కి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి కాలువలను ఏర్పాటు చేసేందుకు అధికారులు సంసిద్ధమయ్యారు. ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో కాలువలు పొంగిపోయి పర్చూరు ప్రాంతాన్ని వరద నీరు ముంచెత్తింది. దీంతో ఆయా గ్రామాలతోపాటు పంట పొలాలు సైతం ముంపునకు గురయ్యాయి. వరద పోటెత్తడంతో భారీ నష్టం కలిగింది.

నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణంలో ఇరువైపులా డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయకపోవటం వల్ల భవిష్యత్‌లో వరద వస్తే భారీ నష్టం వాటిల్లుతుందని అధికారులు గుర్తించారు. ఇలాంటి దుస్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా పర్చూరు వాగు నుంచి వై జంక్షన్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా కాలువలు తవ్వేందుకు హద్దులు వేయాలని జాతీయ రహదారుల సంస్థ ఈఈ ఈనెల 1న లేఖ రాశారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల నేపథ్యంలో పర్చూరు పంచాయతీ, ఆర్అండ్‌బీ, రెవెన్యూ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఇటీవల కొలతలు వేసి హద్దులు నిర్ణయించి సంబంధిత ఆక్రమణదారుల వివరాలు సేకరించారు. ఆక్రమణలు ఎందుకు తొలగించకూడదో ఈనెల 27వ తేదీన వివరణ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీచేశారు. విచారణ అనంతరం ఆక్రమణలు తొలగించి కాలువలను అభివృద్ధి చేస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే ఆక్రమణలు తొలగింపు అనివార్యమని ఉన్నతాధికారులు సైతం స్పష్టం చేశారు.

అంబేడ్కర్‌కు వాడవాడలా నివాళులు



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

యద్దనపూడి(మార్టూరు), నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం యద్దనపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టరు బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్‌కే మహమ్మద్ అకీబ్ జావెద్, పంచాయతీ కార్యదర్శి శ్రీను, ఏపీవో రమేష్ పాల్గొన్నారు.

పంగులూరులో...

పంగులూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదవాడ జడ్పీ హైస్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో స్వరూపారాణి, తహసీల్దారు పోపూరి సింగారావు, డిప్యూటీ ఎంపీడీవో సుమంత్, ప్రధానోపాధ్యాయులు రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శి యర్రం సీతారావమ్మ పాల్గొన్నారు.

చినగంజాంలో...

చినగంజాం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కడవకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీడీవో కె.ధనలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించార. కార్యక్రమాల్లో రీ సర్వే డీటీ సుజాత, ఏవో పూర్ణచంద్రరావు, గ్రామ సచివాలయం-2 కార్యదర్శి ఎం.వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చీరాల ప్రాంతంలో...

చీరాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కేవీపీఎస్, రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చీరాల పట్టణంలో రాజ్యాంగం ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముక్కోణం పార్కు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లింగంపల్లి జయరాజ్, ఎన్ బాబురావు, గుమ్మడి ఏసురత్నం, రత్న ప్రకాష్, గోసాల సుధాకర్, మార్పు దీనరాజ్, విజయ్ పాల్గొన్నారు. మండల పరిధిలోని దేవాంగపురి శంకరయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణీ ఆధ్వర్యంలో రాజ్యాంగం ఆమోదం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మాక్ అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారం ప్రదర్శించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, ప్రసన్నకుమారి, రత్నమాణిక్యం, లక్ష్మీ పాల్గొన్నారు.

పర్చూరులో...

పర్చూరు, కారంచేడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం పర్చూరు, కారంచేడు మండలాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పర్చూరు బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.జాన్‌బాబు, జాయింట్ సెక్రటరీ కాసా అశోక్‌కుమార్, హెచ్‌ఎం ఎస్.అవని పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి



మార్టూరులో బైక్ ర్యాలీ చేస్తున్న రైతు సంఘంనాయకులు

అద్దంకిటౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : లేబర్ కోడ్‌ను రద్దు చేయ్యాలని బాపట్ల జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో దేశవ్యాప్తంగా నవంబరు 26 రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా కార్మిక, రైతు సంఘాల నిరసన పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలోసభ్యులు కే.నాగేశ్వరరావు, ఆదాం, శామ్యూల్, గణేష్, తోట వెంకటేశ్వర్లు, దాసరి అలివేలమ్మ, ఎం. కోటయ్య, మార్కు పాల్గొన్నారు.

రైతు సంఘాల నేతల నిరసన ర్యాలీ

మార్టూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు సెంటర్లో బుధవారం రైతుసంఘాలు, సీఐటీయూ నాయకులు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ద్విచక్రవాహనాలపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలను రద్దుచేయాలని, విద్యుత్‌ను ప్రైవేటీకరించవద్దని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని నినాదాలిచ్చారు. అనంతరం తహసీల్దారు ప్రశాంతికి వినతిపత్రం అందచేశారు. వీరవల్లి కృష్ణమూర్తి, బత్తుల హనుమంతరావు, సూరిబాబు, మోహనరావు, రాంబాబు పాల్గొన్నారు.

ఇంకొల్లులో...

ఇంకొల్లు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండు చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంకొల్లులో బైక్ ర్యాలీ నిర్వహించారు. కిసాన్ మోర్చా మండల కన్వీనర్ నాగండ్ల వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు కందిమళ్ల రామకోటేశ్వరరావు నేతృత్వంలో తహసీల్దారు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందురాజులు,బాచిన కోటేశ్వరరావు, హనుమంతరావు, గోవిందరెడ్డి, శంకర్, ఆదియ్య, మాదాల అంజియ్య పాల్గొన్నారు.

ఆ రైతులకూ అన్నదాత సుఖీభవ..!

ఈనామ్, అగ్రహారం భూములు సాగు చేసుకునే వారికి ఊరట

1,434 మంది ఖాతాల్లో రూ.1.43 కోట్ల జమ

రెండు విడతల నగదు ఒకేసారి..

హర్షం వ్యక్తం చేస్తున్న పలు గ్రామాల రైతులు

ప్రత్యేక దృష్టి సారించి నిధులు విడుదల చేయించిన గొట్టిపాటి



అద్దంకి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా అగ్రహారం, ఈనామ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మొదటి విడతలో అన్నదాత సుఖీభవ నిధులు జమకాలేదు. ఈ కారణంగా అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు, బల్లికురవ మండలాలలోని అగ్రహారం, ఈనామ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. ఈ విషయాన్ని వారు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకుపోయారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి.. ఆ సమస్యను సీఎం చంద్రబాబునాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెనాయుడు దృష్టికి తీసుకుపోయారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఇచ్చే నగదును అగ్రహారం, ఈనామ్ భూములు సాగు చేసుకునే రైతులకు కూడా వర్తింపచేసేలా కృషి చేశారు. దీంతో ఆ వెంటనే విడతలో, రెండవ విడత నిధులు ఒకే సారి జమ చేయించారు. రెండు విడతలకు కలిపి 10 వేల రూపాయలు జమయ్యాయి. ఇలా 1434 మంది రైతులకు 1.43 కోట్ల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాలలో పడ్డాయి.

సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెంలలో మొత్తం 1,373 మంది రైతులు అగ్రహారం, ఇనామ్ భూములు సాగు చేసుకుంటుండగా వారిలో 976 మందికి 97.60 లక్షల రూపాయలు, బల్లికురవ మండలం చెన్నుపల్లిలో 879 మంది రైతులు ఉండగా 462 మందికి 46,20 లక్షల రూపాయలు జమయ్యాయి. సాంకేతిక కారణాలతో మరో 814 మంది రైతులకు ఇంకా నిధులు జమకాలేదు. క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అర్హులైన రైతులను గుర్తించి జాబితా తయారు చేయాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. నిధులు జమ కాని వారిలో ఎక్కువ మంది ఉమ్మడి కుటుంబంలో సభ్యులుగా ఉండి ఒకే రేషన్ కార్డులో సభ్యులుగా ఉండటం, ఈకేవైసీ చేయించుకొని ఉండకపోవటం తదితర కారణాలతో నిధులు జమకాలేదని తెలుస్తుంది. అర్హుల జాబితా సిద్ధమైన తరువాత మంత్రి రవికుమార్ ప్రత్యేక దృష్టి సారించి అన్నదాత సుఖీభవ నిధులు జమచేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రెండు విడతల నిధులు ఒకే సారి బ్యాంక్ ఖాతాలలో జమ కావటంతో ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రకాశంలో అద్దంకి ప్రకటనతో అన్ని వర్గాల హర్షం



కేక్ కట్ చేస్తున్న రామకృష్ణ, తదితరులు

అద్దంకి,నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : ప్రజాప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ మిషన్ డైరెక్టర్ నాగినేని రామకృష్ణ చెప్పారు. అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో చేర్పటంతోపాటు అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మంత్రి వర్గం చేసిన ప్రతిపాదనలను సీఎం చంద్రబాబునాయుడు అంగీకరించిన నేపథ్యంలో బుధవారం అద్దంకిలో హర్షం వ్యక్తం కేక్ కట్‌చేశారు. స్థానిక పోతురాజు గండిలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం కేక్‌ను కట్ చేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అద్దంకి మండల, పట్టణ పార్టీల అధ్యక్షుడు మానం మురళీమోహన్‌దాస్, అరిగల నాగరాజు, కరి పరమేష్, కాకాని అశోక్, కుందారపు రామారావు, స్టాలిన్, గాలం శ్రీనివాసరావు, రాజశేఖర్, కరిముల్లా, శ్రీనివాసరావు, గోపి పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో...

అద్దంకిని ప్రకాశం జిల్లాలో చేర్పటం, రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయటం పట్ల అద్దంకి తాలూకా ఉద్యోగుల సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్‌జీవో సంఘ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అవీఇవీ

మత్స్యకార యువకుడు మృతి

సుమారు 15 అడుగుల వంతెనపై నుంచి జారిపడినట్లు ఆనవాళ్లు

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

ఇటీవలే ఓ యువతితో నిశ్చితార్థం



ఓసిపిల్లి మోషే(ఫైల్)

ఈపూరుపాలెం(చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఓ మత్స్యకార యువకుడు మంగళవారం అర్ధరాత్రి అనుమానాస్పదరీతిలో దుర్మరణం చెందాడు. అందిన వివరాల ప్రకారం... చీరాల మండల పరిధిలోని దానాయిపేటకు చెందిన ఓసిపిల్లి మోషే(26) మత్స్యకారుడు. ఇటీవలే ఇతనికి ఓ యువతితో నిశ్చితార్థం కూడా జరిగింది. వచ్చే ఏడాది వేసవిలో వివాహానికి పెద్దలు సిద్ధపడ్డారు. ఇదిలా ఉంటే.. మోషే కొద్ది రోజులుగా మిత్రులు ముత్యాలు, మనోజ్‌తో కలిసి గ్రామంలోని చర్చి సమీపంలోని ఓ ఇంట్లో రోజూ రాత్రిపూట నిద్రిస్తున్నారు. ఈక్రమంలోనే మంగళవారం రాత్రి కూడా పడుకున్నారు. రాత్రి 11 గంటల సమయం వరకు మిత్రులతో కలిసి పడుకున్న మోషే అర్ధరాత్రి సమయంలో స్కూటీతో సహా 167 ఏ వాడరేవు - పిడుగురాళ్ల నూతన జాతీయ రహదారి ఈపూరుపాలెం స్ట్రయిట్ కట్ వద్ద ప్రస్తుతం సగం పూర్తయిన ఆర్వోబీ వంతెన వద్ద తీవ్ర రక్తస్రావంతో విగతజీవిగా పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీఐ నాగభూషణం మృతుని వేలిముద్ర ఆధారంగా ఫోన్ లాక్ ఓపెన్ చేసి కొన్ని నెంబర్లకు ప్రయత్నించగా మృతుని వివరాలు చెప్పారు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడు అవగాహన లోపంతోనే పూర్తికాని వంతెనవైపు ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో మృతుడు ఒంటరిగా సుమారు 5 కిలోమీటర్లు ప్రయాణించడంపై పలు సందేహాలు రేకెత్తుతున్నాయి.

రాష్ట్రస్థాయి బేస్ బాల్ జట్టుకు ముగ్గురు బాలికలు



ఎంపికైన ముగ్గురు బాలికలతో ఉపాధ్యాయులు

మార్టూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ బాలికల జట్టుకు మండలంలోని కోలలపూడి జడ్పీ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు బాలికలు ఎంపికయ్యారు. మైనంపాడులో రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ బాలికల జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ 17 జట్టుకు హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థినులు ఎం.భాగ్యశ్రీ, కె రాధికాశ్రీలక్ష్మిలు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 14 విభాగంలో 8వ తరగతి విద్యార్థిని వై అర్చనా హేమశ్రీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం హైస్కూల్‌లో ముగ్గురు బాలికలను ప్రధానోపాధ్యాయులు కృష్ణప్రసాద్, పీఈటీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రవి, కరిముల్లా, ఉషశ్రీ, నాగమ్మలు అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ బాగుండాలి

జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి



మాట్లాడుతున్న పీడీ రాధామాధవి

ఇంకొల్లు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవీ సూచించారు. ఇంకొల్లు రోటరీ గంగా భవనంలో బుధవారం సీడీపీవో సులోచన ఆధ్వర్యంలో ప్రాజెక్టు సమావేశం జరిగింది. ఇంకొల్లు, చినగంజాం, కారంచేడు మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా పర్చూరు ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వాణీ, లీలావతి, హిమబిందు, సునీత, సుమలత, ఉషారాణి పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా మరియమ్మ బాధ్యతలు



మరియమ్మకు ఉత్తర్వులు అందజేస్తున్న అధికారులు

వేటపాలెం(చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండల డిప్యూటీ ఎంపీడీవోగా బుధవారం జే మరియమ్మ బాధ్యతలు చేపట్టారు. బాపట్ల మండల పరిధిలోని ఇప్పటి వరకు ఈవోగా పనిచేసిన ఆమె ఉద్యోగోన్నతిపై వచ్చారు. ఈ క్రమంలో ఎంపీడీవో రాజేష్‌బాబు, ఇతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

పూసపాడు విద్యార్థికి లోకేష్ అభినందనలు

ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక



రాజశేఖర్‌ను అభినందిస్తున్న నారా లోకేష్

ఇంకొల్లు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యార్థి మాక్ అసెంబ్లీకి ఇంకొల్లు మండలంలోని పూసపాడు ఎస్‌కేఏవీఎస్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఆలూరి రాజశేఖర్ పర్చూరు నియోజకవర్గం నుండి ఎంపికయ్యాడు. మొత్తం 175 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా రాజశేఖర్‌ను ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్, రాజశేఖర్‌ను అభినందించారు. రాజశేఖర్ ఎంపిక పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కరెస్పాండెంట్ ప్రసాద్‌లు అభినందించారు.

భాస్వరం ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న హెచ్‌వో దీప్తి

అద్దంకి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మొక్కజొన్న, శనగ పంట సాగు చేసే రైతులు ముందుగా భాస్వరం ఎరువులను దుక్కిలోనే వేసుకోవాలని మండల ఉద్యానశాఖ అధికారిణి ఎస్. దీప్తి సూచించారు. బుధవారం మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో సాగు చేస్తున్న పలు ఉద్యాన పంటను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వీఏఏ చాందిని పాల్గొన్నారు.